ప్రజాశక్తి

శుక్రవారం 17 అక్టోబర్ 2025 8 పేజీలు


గుంటూరు


పల్నాడు

పత్తి కొనుగోలు ఎప్పుడు?

- సిసిఐ నిర్ణయం కోసం రైతుల ఎదురుచూపులు
- గుంటూరు, పల్నాడు జిల్లాల్లో మొదటి తీతలు ప్రారంభం
- ఎకరాకు సగటును రెండు క్వింటాళ్ల దిగుబడి



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో తొలి విడత తీసిన పత్తి రైతుల ఇళ్లకు చేరుతోంది. జులై మొదటి వారంలో సాగు చేసిన పొలాల్లో పత్తి తీతలు గత వారమే ప్రారంభమయ్యాయి. కానీ ఇప్పటి వరకు సిసిఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదు. కొనేవారూ లేరు. మొదటి విడత ఎకరానికి రెండు నుంచి మూడు క్వింటాళ్ల వరకు పత్తి దిగుబడి వస్తుందని రైతులంటున్నారు. పల్నాడు జిల్లాలో 2.26 లక్షల ఎకరాలు, గుంటూరు జిల్లాలో 60 వేల ఎకరాలలో ఈ ఏడాది పత్తి సాగు చేశారు. గతేడాది కంటే ఈ ఏడాది రెండు జిల్లాల్లో కలిపి 70 వేల ఎకరాల్లో తక్కువగానే పత్తి సాగైనా దిగుబడులు ప్రస్తుతం ఆశాజనకంగా ఉన్నాయి. తెగుళ్ల, చీడపీడలను తట్టుకుని పంటను కాపాడుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. ప్రధానంగా గులాబి పురుగు పత్తి పైరును వెంటాడుతోంది. గత వారం రోజులుగా వర్షాలు తగ్గడంతో రైతులు పత్తి తీయడంపై దృష్టి కేంద్రీకరించారు.

అయితే ఉమ్మడి జిల్లాలో ఇంకా ఎక్కడా పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదు. వ్యాపారులే అనధికారికంగా రైతుల నుంచి స్వల్ప స్థాయిలో కొనుగోలు చేస్తున్నారు. రైతుల నుంచి కొనుగోలుకు సిసిఐ ఇంకా కేంద్రాలను ప్రారంభించలేదు. ప్రధానంగా జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలుకు టెండర్లు పిలిచారు. టెండర్ల ఖారురులో జాప్యమైంది. ఈ టెండర్లు గురువారం ఖరారైనట్లు తెలిసింది. రాష్ట్రం మొత్తం మీద 82 జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని అధికారులు చెబుతున్నారు. కానీ ఎప్పటి నుంచి కొనుగోలు ప్రారంభం అవుతుందనేదీ ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. ఈ ఏడాది పత్తి క్వింటాలు కనీస మద్ధతు రూ.8110గా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ధర పూర్తి స్థాయిలో లభిస్తే తమకు కొంత వరకు మేలు జరుగుతుందని రైతులు ఆశిస్తున్నారు. గతేడాది అక్టోబరు చివరి కల్లా సిసిఐ కేంద్రాలను ప్రారంభించినా స్వల్పంగా సిసిఐ కొనుగోలు చేసిందనే ఆరోపణలు వచ్చాయి. సిసిఐ కేంద్రాలుగా ఎంపిక చేసిన జిన్నింగ్ మిల్లులకు వెళ్లాల్సి రావడంతో కొంత మంది రైతులు ఇబ్బంది పడుతున్నారు. దూరంగా ఉన్న జిన్నింగ్ మిల్లులకు వెళ్లలేక రైతులు దళారీలకు ఇళ్ల వద్దనే అమ్ముకోవడం వల్ల గతేడాది గరిష్టంగా క్వింటాళ్కు రూ. 5500 మించి ధర రాలేదు. గతేడాది కనీస మద్ధతు రూ.7521 ఉండగా ఈ ఏడాది రూ.589 పెంచారు.

అయితే సిసిఐ నిబంధనలు రైతులకు శరాఘాతంగా మారాయి. ఈ-క్రాప్‌లో నమోదు చేసుకోవడంతో పాటు రైతు సేవా కేంద్రంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ వద్ద పేర్లు నమోదు చేసుకోవాలి. సిఎం యాప్‌లో పేర్లు నమోదు చేశాక సమీపంలోని కొనుగోలు కేంద్రంగా ఉన్న జిన్నింగ్ మిల్లులకు వెళ్లాల్సి ఉంది. అలాగే తేమ శాతం 6 శాతం మించకూడదని నిబంధనలు పెట్టారు. ఈ నేపథ్యంలో జిల్లాలో పత్తి కొనుగోలుపై జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా క్షేత్రస్థాయిలో పరిశీలించగా తేమ శాతం . 15 శాతం వరకు అనుమతించాలని రైతులు కలెక్టర్‌ను కోరారు. ఇందుకు సిసిఐ అధికారులు ఏ మేరకు అంగీకరిస్తారన్నదీ ప్రశ్నార్థకమే.

నేడు కెఎల్‌యులో ఉపగ్రహ ప్రయోగం

వర్సిటీ సొంత సాంకేతికతతో రూపొందించిన 34 మంది విద్యార్థులు

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

కెఎల్ యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన 34 మంది విద్యార్థులు ఆరు నెలలపాటు శ్రమించి రూపొందించిన 3 రకాల ఉపగ్రహాలను (శాటిలైట్స్) శనివారం ఉదయం 5:30 నుంచి 8 గంటల మధ్యలో ప్రయోగించనున్నారు. తమ వర్సిటీ సొంత టెక్నాలజీతో రూపొందించిన చిన్న తరహా ఉపగ్రహ ప్రయోగం చేయబోతున్నామని వీసీ డాక్టర్ జి.పార్ధసారదివర్మ తెలిపారు. భూమి నుండి సుమారు 12-13 కిలోమీటర్ల ఎత్తులో ఉంటూ 800 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తూ వాతావరణంలో వస్తున్న మార్పుల పరిశోధన, టెలిమెట్రీ పరీక్ష ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తూ పరిశోధనలు చేయడానికి కెఎల్ శాట్ పేరుతో చిన్న ఉపగ్రహాన్ని ఆకాశంలోకి పంపడానికి తమకు అనుమతులు వచ్చాయన్నారు. లాంచ్ ప్యాడ్‌గా గ్రీన్ ఫీల్డ్ క్యాంపస్‌లోని క్రికెట్ మైదానాన్ని ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి ప్రయోగం తమకు ఇది రెండవదని చెప్పారు. ఈ మిషన్‌కు చీఫ్ ఆఫ్ ఆపరేషన్స్‌గా మాజీ డైరెక్టర్ డాక్టర్ కె.శరత్ కుమార్ వ్యవహరిస్తుండగా చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్‌గా పూర్వ విద్యార్థుల విభాగ డైరెక్టర్ డాక్టర్ కె.సిహెచ్ శ్రీకావ్య వ్యవహిరిస్తున్నారని తెలిపారు.

ప్రయోగంలో స్పేస్‌శాట్ ట్రాకర్ కీలక అంశమని, ఇది 35కిలోమీటర్ల ఎత్తు వరకు వెళుతుందని, క్యూబ్ శాట్ మాడ్యూల్ యొక్క నిజ-సమయ ట్రాకింగ్‌ను నిర్ధారిస్తుందని వివరించారు. ఎటిసి గన్నవరం పర్యవేక్షణలో షెడ్యూల్ చేయబడిందని, ఎటిసి విజయవాడ విమానాశ్రయం విజయవాడ, చెన్నైలోని ఎటిఎస్ కార్యాలయాల నుండి నిరంతర సమన్వయం చేసుకుంటామని చెప్పారు. కార్బన్ మోనాక్సైడ్, మీథేన్ వంటి వివిధ వాయువులను గుర్తించడం, కచ్చితమైన చలనం, ధోరణిని ట్రాక్ చేయడం, ఉష్ణోగ్రతను పర్యవేక్షించడం, ఓజోన్ స్థాయిలను గుర్తించడానికి అంతరిక్షంలోకి వెళ్లడమని చెప్పారు. నిరంతర విద్యుత్ సరఫరాను నిర్ధారించడం అనేది బ్యాటరీ నిర్వహణ వ్యవస్థ (బిఎస్ఎం) లేయర్, ఇది మిషన్-క్లిష్టమైన భాగమని, ఈ లేయర్‌లో సౌర ఫలకాలు, లిథియం-అయాన్ బ్యాటరీలు వంటి విద్యుత్ సరఫరా భాగాలు ఉంటాయన్నారు. ప్రాజెక్ట్‌కు కెఎల్ఇఎఫ్ ఛైర్మన్ కోనేరు సత్యనారాయణ నిధులు సమకూర్చారని తెలిపారు.



ఉపగ్రహం పేలోడ్‌ను మోసుకెళ్లే డ్రోన్



సదస్సు పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

19న పిపిపి వ్యతిరేక సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ వైద్య కళాశాలలను పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ విధానంలోకి మార్చడాన్ని నిరసిస్తూ ఈనెల 19న విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య భవన్‌లో ఉదయం 10:30 గంటలకు జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పౌర సంస్థల ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పోస్టర్‌ను స్థానిక రామన్నపేటలోని జనచైతన్య వేదిక హాలులో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ప్రముఖ వైద్యులు, ఏపీ మెడికోస్ పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు, జనచైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.ధనుంజయరెడ్డి, డిబిఎఫ్ వ్యవస్థాపకులు కొరివి వినయ్‌కుమార్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు యశ్వంత్, దళిత బహుజన ప్రజాసంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు పాటిబండ్ల కోటేశ్వరరావు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదస్సును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ పి.వి.రమేష్ ప్రారంభిస్తారని, సిపిఐ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శులు కె.రామకృష్ణ, వి.శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ మీడియా కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఎన్.తులసీరెడ్డి, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు సహా 50 పౌరసంస్థలు, స్వచ్ఛంద సంస్థల రాష్ట్ర నేతలు హాజరవుతారని తెలిపారు. సదస్సులో పిపిపి వ్యతిరేక పోరాట ఉద్యమ కమిటీని ఎన్నుకొని ఐక్య ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది శిఖా సురేష్, సామాజిక విశ్లేషకులు సాధు మాల్యాద్రి, నల్లమోతు సాంబశివరావు పాల్గొన్నారు.

అమెరికా ఆధిపత్య ధోరణులకు వ్యతిరేకంగా నేడు సదస్సు

హాజరుకానున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అమెరికా ఆధిపత్య ధోరణులకు వ్యతిరేకంగా నరసరావుపేట పట్టణం పల్నాడు రోడ్డులోని ఎస్.ఎస్.ఎన్ కళాశాల ఆడిటోరియంలో శుక్రవారం సదస్సు నిర్వహిస్తామని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ గురువారం తెలిపారు. సదస్సుకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు హాజరై ప్రసంగిస్తారన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు, అదనపు సుంకాల పేరుతో ప్రపంచ దేశాలపై ఆర్థిక దాడి చేస్తున్నారని, సామ్రాజ్యవాద పెత్తనాన్ని కొనసాగిస్తున్నాడని, దీని ప్రభావం భారతదేశంపై తీవ్రంగా ఉన్నా ప్రధాని మోడీ ఎందుకు మౌనం వహిస్తున్నారో ప్రజలకు అవగాహన కల్పించేందుకు సదస్సును ఏర్పాటు చేశామని తెలిపారు.



నవ సమాజాన్ని నిర్మించాల్సింది ఉపాధ్యాయులే

- అంకిత భావంతో పనిచేసి ప్రభుత్వ బడిని కాపాడుకుందాం
- నూతన ఉపాధ్యాయులు అభినందన కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : ఉద్యోగం కోసం తపస్సు చేసి, ఎన్నో అవరోధాలను అధిగమించి.. విజయం సాధించి.. ప్రభుత్వ బడిలోకి అడుగు పెట్టిన నూతన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల రక్షణే ధ్యేయంగా వృత్తి పట్ల అంకితభావంతో పని చేయాలని యుటిఎఫ్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మోహనరావు కోరారు. నూతన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు చెబుతూ గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో చదువుకునే వారంతా పేద, మధ్య తరగతి పిల్లలని, వారి పట్ల బాధ్యతగా మెలగాలని సూచించారు. ఉపాధ్యాయ ఉద్యోగమంటే నవ సమాజాన్ని నిర్మించే ప్రధాన బాధ్యతని అన్నారు. ప్రభుత్వ బడికి వచ్చే పిల్లల తల్లిదండ్రులు రోజువారి పని చేస్తే గాని జీవనం గడవని వారని, ప్రభుత్వ బడిలో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాల పట్ల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రభుత్వ బడి పట్ల నమ్మకాన్ని కల్పించాలని కోరారు. ప్రభుత్వ విద్య పరిరక్షణ, ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడుతూ చెన్నుపాటి లక్ష్మయ్య, అప్పారి వెంకటస్వామి, దాచురి రామిరెడ్డి, మైనేని వెంకటరత్నం లాంటి త్యాగధనుల వారసత్వాన్ని కొనసాగిస్తున్న సంఘం యుటిఎఫ్ అని అన్నారు. ఈ సందర్భంగా 46 మందికి సర్వీసు రిజిస్టర్లను అందించారు. యుటిఎఫ్ నాయకులు కె.ఉషా శౌరి రాణి, టి.వెంకటేశ్వర్లు, జి.ఆంజనేయులు, ఎల్.పూర్ణచంద్రరావు, కోటేశ్వరరావు, అబ్దుల్ నయుం హైదర్‌వలి, నాగయ్య, టి.ఏడుకొండలు, సునీత, మౌలాబి, రవికాంత్ పాల్గొన్నారు.

యువకుడి హత్య కేసులో ఏడుగురు అరెస్టు

- ఇప్పటికే రిమాండ్‌లో ప్రధాన నిందితుడు
- అంగీకారం లేకుండా చెల్లి పెళ్లి చేసుకుందని హత్య

- 2 లో



'శ్రీ భ్రమరా జెన్నిత్ సిటీ' వెంచర్‌లో నివాసితుల నిరసన

ప్రజాశక్తి - వినుకొండ

తమ సమస్యలను పరిష్కరించాలని స్థానిక 'శ్రీ భ్రమరా జెన్నిత్ సిటీ వెంచర్' నివాసితులు వెంచర్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు వెంచర్ ఆవరణలో గురువారం కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీధి దీపాలు లేక పూర్తిగా అంథకారంగా ఉందని, రాత్రి వేళల్లో ఇంటి నుంచి బయటకు రావాలంటేనే భయంగా ఉందని చెప్పారు. ఈ అంశాలపై యాజమాన్యం నిర్లక్ష్యం వీడాలన్నారు.



క్రీడల్లో 'రెయిన్‌బో' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కారంపూడి

స్థానిక బ్రహ్మనాయుడు జెడ్‌పి పాఠశాలలో ఈ నెల 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నిర్వహించిన పాఠశాల క్రీడల సమాఖ్య (ఎస్‌జిఎఫ్ఐ) మండల స్థాయి క్రీడా పోటీల్లో కారంపూడి రెయిన్‌బో పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. అండర్-14 బాలుర కబడ్డీలో ఒకరు, అండర్-17లో ఇద్దరు, అండర్-17 బాలుర వాలీబాల్‌లో ముగ్గురు, అండర్-14 బాలుర బ్యాడ్మింటన్‌లో ఒకరు, అండర్-17లో ముగ్గురు, అండర్-17 బాలుర చెస్‌కు ఒకరు, అండర్-17 బాలుర ఖోఖోలో ఒకరు, అండర్-17 బాలుర అథ్లెటిక్స్‌లో ముగ్గురు మండల స్థాయిలో విజయం సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ కె.వెంకటరావు, ఎం.రామలింగారెడ్డి, కె.చందు, పిఇటి బి.హనుమంతరావు నాయక్, బి.రవీంద్రతో అభినందించారు.

21 మంది ఈశ్వర్ ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తమ కళాశాలలో బిటెక్ చివరి ఏడాది చదువుతున్న విద్యార్థులకు ప్రఖ్యాత క్యూ స్పైడర్ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో 21 మంది ఉద్యోగాలు సాధించినట్లు ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నాగమల్లేశ్వరరావు గురువారం తెలిపారు. నరసరావుపేట మండలం కేసానుపల్లిలోని కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల ఛైర్మన్ షేక్.మీరావలి, సెక్రటరీ - కరస్పాండెంట్ షేక్ .కరీమ్ మొహిద్దీన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్.షేక్ మస్తాన్ షరీఫ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్ నజీమా తదితరులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ప్రాంగణ ఎంపికల్లో 200 మందికి పైగా విద్యార్థులు పాల్గొనగా వివిధ విభాగాలలో కంపెనీ ప్రతినిధులు తేజస్విని, నిఖిత కంపెనీ యొక్క విధి విధానాలను పవర్ పాయింట్ ప్రసంటేషన్ ద్వారా వివరించిన అనంతరం ప్రాంగణ ఎంపికలను నిర్వహించారన్నారు. ఎంపికైనవారు జనవరిలో ఉద్యోగాల్లో చేరతారని, వార్షిక వేతనం రూ.5.50 లక్షలని చెప్పారు. సాఫ్ట్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్ లాంటి శిక్షణ తరగతులు నిర్వహించడం ద్వారా తమ విద్యార్థులు 95 మంది బహుళ జాతి కంపెనీల్లో ఉద్యోగాలు సాధించారని టిపిఓ డాక్టర్ షేక్. ముజీర్ తెలిపారు.



యువకుడి హత్య కేసులో ఏడుగురు అరెస్టు

- ఇప్పటికే రిమాండ్‌లో ప్రధాన నిందితుడు
- అంగీకారం లేకుండా చెల్లి పెళ్లి చేసుకుందని హత్య



వివరాలు వెల్లడిస్తున్న తూర్పుడీఎస్పీ అబ్దుల్ అజీజ్ తదితరులు .. వెనక ముసుగుల్లో నిందితులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పాత గుంటూరు పోలీసు స్టేషన్ పరిధిలో ఈనెల 7న జరిగిన కుర్రా నాగ గణేష్ (24) హత్య కేసులో ఏడుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు వివరాలను తూర్పు డిఎస్‌పి అబ్దుల్ అజీజ్ గురువారం మీడియాకు తెలిపారు. ఈ కేసులో ఇప్పటి వరకు 8 మందిని అరెస్టు చేశామన్నారు. సోదరుల అంగీకారం లేకుండా యువతి వివాహం చేసుకోవడంతో ఆమె భర్తను ఆమె సోదరుడు కీర్తి దుర్గారావు హత్య చేయించాడని, అతను ఈనెల 9వ తేదీన గుంటూరు కోర్టులో లొంగిపోగా మేజిస్ట్రేట్ రిమాండ్ విధించారని తెలిపారు. నాగ గణేష్ అతని స్నేహితుడు సంకుల కరుణతో కలసి ఈనెల 7 ముత్తూట్ ఫైనాన్స్‌లో పని ముగించుకుని వస్తుండగా కీర్తి దుర్గారావు, అతని స్నేహితులు మొత్తం 8 మంది కలిసి మారణాయుధాలతో దాడి చేశారని, ఈ క్రమంలో కరుణ పారిపోగా నాగగణేష్ అక్కడే కుప్పకూలాడని, ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడని డీఎస్పీ వివరించారు. నిందితుల అరెస్టు కోసం పాత గుంటూరు సిఐ కె.వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేయగా 15వ తేదీ రాత్రి పొద్దుపోయిన అడవితక్కెల్లపాడు పంచాయతీ పరిధి గొర్లవారిపాలెం సమీపంలో ఏడుగుర్ని అరెస్టు చేశామన్నారు. హత్యకు ప్రోత్సహించిన దాసరి వీరయ్యను కూడా 16వ తేదీనతెల్లవారుజామున అరెస్టు చేశామన్నారు. అరెస్టయిన వారిలో షేక్ నూర్ బాష జిలానీ, బత్తెన లోకేష్, తుమ్మల శివయ్య, జంపని వంశీ, శాఖమురి గోపికృష్ణ, ఎ.గోపి, కీర్తి పాములు, దాసరి వీరయ్య ఉన్నారు. కేసును సిఐ కె.వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్ఐ ఎన్.సి.ప్రసాద్ దర్యాప్తు చేస్తున్నారు.



సీడ్ యాక్సెస్ రోడ్డుకు భూములిచ్చేందుకు అంగీకారం

ప్రజాశక్తి- తాడేపల్లి


రాజధాని సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణంలో భాగంగా ఉండవల్లి రైతులు రోడ్డు నిర్మాణానికి భూములివ్వటానికి 30 మంది ముందుకు వచ్చారు. ఇందుకు ప్రతిగా వారికి సిఆర్‌డిఎ అధికారులు పలు హామీలిచ్చారు. రైతులతో సిఆర్‌డిఎ అడిషనల్ కమిషనర్ భార్గవతేజ, డిప్యూటీ కమిషనర్ చిన్ని కృష్ణ గురువారం సమావేశమయ్యారు. మొత్తం 42 మంది రైతులు 37 ఎకరాలు భూమి ఇవ్వాల్సి ఉండగా వీరిలో 30 మంది రోడ్డు నిర్మాణానికి భూములు ఇచ్చేందుకు అధికారులతో ఒప్పందం కుదుర్చుకున్నారు. మరో ఆరుగురు అంగీకరించలేదు. ప్రస్తుతం సీడ్ యాక్సెస్ రోడ్ రైతులకు ఇచ్చిన పరిహారం మాదిరిగానే మిగిలిన ఏడుగురు రైతులకు కూడా ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తమ కేటాయించిన వాణిజ్య, గృహ నివాస స్థలాల్లో రహదారులు, విద్యుత్తు, డ్రెయినేజీ, మంచినీటి వంటి ప్రాథమిక సదుపాయాలను ఆరు నెలల కాలంలో అభివృద్ధి చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీడ్ యాక్సెస్ రోడ్డుకు భూమి పోగా మిగిలిన భూమిలో తాత్కాలికంగా రైతులు వినియోగించుకోవడానికి అనుమతులు ఇవ్వాలన్నారు. ఇందుకు అంగీకరిస్తేనే భూములిస్తామని చెప్పారు. ల్యాండ్ పూలింగ్లో భూములిచ్చే రైతులకు ఎస్ఎస్ఐఆర్ 4 ను వర్తింపజేయాలని అధికారులను కోరారు. ఎన్సీఎల్ సంస్థకు చెందిన 6.72 ఎకరాల్లో గృహ నివాస స్థలాలను రైతులకు కేటాయించాలని విన్నవించారు. ఇందుకు అధికారులు సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, రైతులు కె.ఈశ్వర్‌రెడ్డి, అంజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మునిరెడ్డి, వనజాక్షి పాల్గొన్నారు.

కొత్త విద్యుత్ స్తంభం ఏర్పాటు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - పొన్నూరు

స్థానిక అంబేద్కర్ కాలనీ 23వ వార్డులో ప్రమాద భరితంగా ఉన్న విద్యుత్ స్తంభం స్థానంలో కొత్త స్తంభాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. 'ప్రాణాలు పోయేదాకా స్పందించరా' అనే శీర్షికతో ప్రజాశక్తిలో సోమవారం వార్త ప్రచురితమైన నేపథ్యంలో అధికారులు స్పందించారు. దీనిపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.





హాస్టల్ విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

స్థానిక ఎస్సీ హాస్టల్‌లోని 40 మంది విద్యార్థినులకు టిడిపి మండల అధ్యక్షులు గింజుపల్లి శివరామ్ ప్రసాద్ గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. అందరూ బాగా చదువుకొని ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. పాతమల్లయపాలెం సొసైటీ ప్రసిడెంట్ కుర్రీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎంతో మంది హాస్టల్ లో చదువుకొని గొప్ప వాళ్లయ్యారని, మీరు బాగా చదువుకొని తల్లితండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి భాగ్యరావు, సదాశివరావు, మీరాస పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

కొరిటెపాడు బ్రాంచి-03141
హరి హర మహల్ ఎదురుగా, కొరిటెపాడు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522207.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు:
ఋణగ్రహీత(లు): 1. శ్రీమతి కళింథా జీవికా రాణి, భర్త: నామా రాజ కుమార్, చిరునామా: ఫ్లాట్ నెం. 502, నాల్గవ అంతస్తు, వసుంధర హైట్స్, విజయ దుర్గా నగర్, హోసన్నా మందిర్ పక్కన, గోరంట్ల, గుంటూరు-522034.
విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొరిటెపాడు బ్రాంచి (03141) వారికి మీరు శ్రీమతి కళింథా జీవికా రాణి గారు చెల్లించవలసిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **కొరిటెపాడు బ్రాంచి (03141),** సెక్యూర్డ్ క్రెడిటార్, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద **ది. 17-09-2024** తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ద్వారా అందులో పేర్కొన్న సమయంలోగా బకాయిలు చెల్లించాలని మిమ్మల్ని కోరడమైనది. మీరు ఆ నోటీసులో నిర్దేశించిన గడువులోగా దాన్ని పాటించడంలో విఫలం అయినందున అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6 / 8తో కలిపి **ది. 02-01-2025**న సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. ఈ-వేలం యొక్క తేదీ మరియు సమయం, ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఈ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

అందువల్ల, మీరు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకి ముందే బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని, తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ చేసిన వ్యయాలతో సహా చెల్లిస్తే, ఆస్తి అమ్మకం కోసం ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) లో పేర్కొన్నట్లుగా మీరు మీ ఆస్తిని విముక్తి చేసుకోవచ్చు.

స్థిరాస్తి వివరములు
షెడ్యూల్-ఏ: గుంటూరు జిల్లా, గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు కొరిటెపాడు సబ్-జిల్లా, గోరంట్ల గ్రామ పంచాయతీ ఏరియా, ప్రస్తుతం గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గోరంట్ల గ్రామం, డి.నెం. 488లో గల విస్తీర్ణం ఎకరా 6.92 సెంట్ల స్థలంలో వి.జి.టి.ఎం. యు.డి.ఎ, గుంటూరు క్రింద ఎల్.పి. నెం. 9/2006/జి.ఎన్.టి యొక్క ప్లాట్ నెం.లు 309 మరియు 310 ప్రకారం ప్లాట్లుగా విభజించబడిన ఎకరా 2.41 సెంట్ల విస్తీర్ణంలో ఉన్న 418 చదరపు గజాల స్థలంలో "వసుంధర హైట్స్" పేరుతో నిర్మించిన అపార్ట్‌మెంట్ బహుళ అంతస్తుల భవనం యొక్క **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 308-57-0, **పడమర:** ప్లాట్ నెం. 311-57-0, **ఉత్తరం:** ప్లాట్ నెం. 313 & 314-66-0, **దక్షిణం:** 40 అడుగుల వెడల్పు గల రోడ్డు-66-0. ఈ హద్దుల లోపల 418 చదరపు గజాలు లేదా 349.48 చదరపు మీటర్ల స్థలంలో బహుళ అంతస్తుల "వసుంధర హైట్స్" అపార్ట్‌మెంట్ భవనం నిర్మించబడింది.
షెడ్యూల్-బి: గుంటూరు-522034, గోరంట్ల, హోసన్నా మందిరం పక్కన, విజయ దుర్గా నగర్‌లో పైన పేర్కొన్న ఎ-షెడ్యూల్ ఆస్తిలో మొత్తం 418 చదరపు గజాల స్థలంలో అవిభక్త మరియు అనిశ్చితపు మరియు అవిభాజ్యపు వాటా విస్తీర్ణం 412 చదరపు గజాలు లేదా 34.44 చదరపు మీటర్ల స్థలం లో "వసుంధర హైట్స్" పేరు మరియు శైలిలో నిర్మించిన అపార్ట్‌మెంట్‌లో నాల్గవ అంతస్తులో గల ఒక డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్, ఫ్లాట్ నెం. 502 యొక్క **హద్దులు: తూర్పు:** ఖాళీ స్థలం, **దక్షిణం:** ఖాళీ స్థలం, **పడమర:** లిఫ్ట్, కామన్ కారిడార్ మరియు మెట్ల మార్గం, **ఉత్తరం:** ఖాళీ స్థలం. ఈ హద్దుల లోపల 1185 చ.అ.ల విస్తీర్ణంలో కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్‌తో సహా "వసుంధర హైట్స్" అపార్ట్‌మెంట్‌లో నాల్గవ అంతస్తులో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ నెం. 502 మరియు అన్ని సౌకర్యాలు, దాని ఉమ్మడి మరియు సంయుక్త హక్కులు మరియు "సాధారణ మరియు ఉమ్మడి సౌకర్యాలు, ఉమ్మడి ప్రాంతం, కార్ పార్కింగ్, కామన్ జనరేటర్, బోరు, మోటారు, ఆ ఫ్లాట్‌కు సంబంధించిన సులభ హక్కులు మరియు అనుబంధాలు కూడా."

తేది: 13-10-2025
ప్రదేశము: గుంటూరు
అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న పాస్టర్లు

పాస్టర్స్ డైరెక్టరీ పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - తాడేపల్లి

స్థానిక ప్రకాష్ నగర్ ఎలీమ్ ప్రార్ధనా మందిరంలో గురువారం సాయంత్రం మంగళగిరి నియోజకవర్గ పాస్టర్స్ డైరెక్టరీ - పుస్తకావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాస్టర్లు సిహెచ్.జీవరత్నం, బి.రవి ప్రకాష్, పి.తిమోతి, సిహెచ్ డేవిడ్ గాంధీ, పలువురు పాస్టర్లు మాట్లాడారు. కార్యక్రమంలో పాస్టర్లు యం. జాయ సన్, పాల్, సిహెచ్ యం.భాస్కర్ రావు, ఎవియస్ మణి, తదితరులు పాల్గొన్నారు.

ఎఎన్‌యులో ఆహార దినోత్సవం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఎఎన్‌యులోని సిఎస్ఆర్, ఫుడ్ సైన్స్ న్యూట్రిషన్ అండ్ డైటిటిక్స్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఆహార దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ డైరెక్టర్ డాక్టర్ బి. భబిత, డాక్టర్ ఎం.వెంకటరమణ కిషోర్ రెడ్డి, అపర్ణ, స్ఫూర్తి పాల్గొన్నారు.

వచ్చేనెల నుండి ధాన్యం సేకరణ

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధిలోని నంబూరు గ్రామంలో జిల్లా సివిల్ సప్లై అధికారిణి తులసి ఆధ్వర్యంలో గురువారం రైతులకు రాబోయే సీజన్‌లో వరి ధాన్యం సేకరణ గురించి, వరికి మద్దతు ధర గురించి, ప్రతి గ్రామానికి ఏర్పాటుచేసిన వే బ్రిడ్జిలు, మిల్లర్ల గురించి నంబూరు గ్రామ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవంబర్ నుండి ప్రతి గ్రామంలో వరి ధాన్య సేకరణ జరుగుతుందని, రైతులు వరి పంట కోసిన తర్వాత రెండు మూడు రోజులు పంట ఆర పెట్టుకొని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా తేమ శాతం తక్కువ ఉండేటట్టు చూసుకొని స్థానిక రైతు సేవా కేంద్రాలలో సంబంధిత గ్రామ వ్యవసాయ శాఖ అధికారులను కలిసి వారు చెప్పిన మార్గదర్శకాలను అవలంబించాలని కోరారు. మండలంలో ఎరువులు పురుగు మందులు కృత్రిమ కొరత కలిగించి అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి కె.రమణకుమార్ మరియు గ్రామ నాయకులు, పిఎసిఎస్ ప్రెసిడెంట్ జయరామి రెడ్డి, మరియు నీటి సంఘం అధ్యక్షులు మురళీకృష్ణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ అధికారి రమణ కుమార్

మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని పెద్దకోనేరులో విషాద ఘటన చోటుచేసుకుంది. గండాలయపేటకు చెందిన 28 ఏళ్ల కామాక్షి అనే మహిళ గురువారం మధ్యాహ్నం సమయంలో ఇంటి నుంచి బయల్దేరి బయటికి వెళ్లినట్లు ఆమె తల్లి తెలిపారని పట్టణ ఎస్ఐ రవీంద్ర నాయక్ చెప్పారు. కామాక్షి మానసిక స్థితి బాగోనందువలనే పెద్దకోనేరులో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఇటీవల ఆమె భర్త, అనారోగ్యంతో మరణించారు. ఆమె కుమారుడు అనారోగ్యంతో బాధపడుతున్నాడని మానసికంగా కుంగిపోయినట్లు ఆమె తల్లి తెలిపినట్లు మంగళగిరి పట్టణ ఎస్సై రవీంద్ర నాయక్ తెలిపారు. కేసు దర్యాప్తు ప్రారంభించారు.

క్లీన్ అండ్ గ్రీన్‌పై అవగాహన

ప్రజాశక్తి - మేడికొండూరు

స్థానిక మండల ప్రజా పరిషత్, కార్యాలయంలో గురువారం క్లీన్ అండ్ గ్రీన్ అంశంపై శిక్షణ సమావేశం నిర్వహించారు. జి.హరిబాబు, పంచాయతీ కార్యదర్శి, తాడిశెట్టి వెంకట్రావు, డిజిటల్ అసిస్టెంట్ ప్రొజెక్టర్ ద్వారా శిక్షణ ఇచ్చారు. మండల అభివృద్ధి అధికారి పాల్గొన్నారు.

దాతల సాయాన్ని విద్యార్థులు అందిపుచ్చుకోవాలి



పేట్లు పంపిణీ చేస్తున్న సభ్యులు

ప్రజాశక్తి - కొల్లిపర

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం స్నేహ హస్తాలు ఫౌండేషన్ అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని ఎంఈఓ 1 ఐ వెంకటేశ్వర్లు ఎంఈఓ 2 ఝాన్సీ లత అన్నారు. గురువారం కొల్లిపర మండలం మున్నంగిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎల్ఈ)కు ఒక కంప్యూటర్‌ను స్కూల్లోని 72 మంది విద్యార్థులకు అన్నం తినే కంచాలు, కాపీ రైటింగ్ పుస్తకాలు, ఎక్కాల పుస్తకాలు, పెన్నులు వితరణగా అందించారు. హైదరాబాదులో పనిచేస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అరవ గోపికృష్ణ విద్యార్థులు అందరికీ స్టీలు వాటర్ బాటిల్స్, ఐడి కార్డులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎం.ధనలక్ష్మి, సర్పంచ్ వేమూరి దీనమ్మ, వేమూరి కిషోర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్నంగికి చెందిన నర్సరీ నిర్వాహకులు వంగా శేషిరెడ్డి అందించిన మొక్కలను పాఠశాలలో నాటారు.

భూసార పరీక్ష ఫలితాలపై అవగాహన

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు నియోజక వర్గ పరిధిలోని గుంటూరు రూరల్ మండలంలోని బుడంపాడు గ్రామంలో భూసార పరీక్షా ఫలితాల కార్డుల పై అవగాహన, కార్డుల పంపిణీ కార్యక్రమం గురువారం వ్యవసాయ అధికారి బి. కిషోర్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి కిషోర్ మాట్లాడుతూ రైతులకు భూసార ఫలితాల కార్డుల ప్రాధాన్యత గురించి వివరించారు. భూసార ఫలితాల ఆధారంగా వివిధ పంటలలో ఎరువుల యాజమాన్యం, జీవ ఎరువుల వినియోగం, అలాగే వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న పథకాలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. వరి పంట వేసిన రైతులు కొనుగోలు కేంద్రాల ద్వారా పంటను అమ్ముకోవాలనుకుంటే, వారు తప్పనిసరిగా ఆర్ఎస్‌కె కేంద్రాలలో ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. అలాగే డిజిటల్ క్రాప్ సర్వే (ఈ పంట), ఇంకా నమోదు చేయని రైతులు తక్షణమే ఆర్ఎస్‌కె కేంద్రాలను సంప్రదించాలని తెలిపారు. అనంతరం రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు పంపిణీ చేశారు.



రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు పంపిణీ చేస్తున్న వ్యవసాయ శాఖ అధికారి బి. కిషోర్

IN THE COURT OF THE HON□BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No:1279/ 2020

Between:
State Bank Of India,SMEC, Arundel Pet , Guntur,Rep.by it□s Chief Manager
....Plaintiff
And
M/s.Mega Digital Photography, rep.by Prop.Thota Mallikarjuna Rao and Another
□.. Defendants

To.
D-1: M/s.Mega Digital Photography, rep. by Prop. Thota Mallikarjuna Rao, son of Sambasiva Rao,Door No.31-14-1211, 14/2, Arundelpet, Ward No.44. Guntur-522002, Guntur Dist.
D-2: Thota Mallikarjuna Rao,S/o. Sambasiva Rao,R/o.Door No.26-39-114, 11th Line A.T.Agraharam, Guntur-522004, Guntur Dist.

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు వారి నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:27-10-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:27-10-2025

లంకా విజయకుమార్,
లంకా వంశీకృష్ణ,వాది తరపు అడ్వకేట్స్,
రవీంద్ర నగర్ , గుంటూరు.

దావా సమన్లు
IN THE COURT OF THE HON□BLE I ADDL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No:1182/ 2023

Between:
Kota Gayathri Devi ....Plaintiff
And
Kuchipudi John Babu □.. Defendant
To.
Kuchipudi John Babu, S/o.Samuel, R/o.Door No.5-278/4,Ayyappa Swami Temple Street,Katevaram, Tenali Town, Guntur Dist-522202

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:22-10-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:22-10-2025

రెడ్డిచెర్ల శ్రీనివాసరాజు,
వాది తరపు అడ్వకేట్,
కన్నా వారి తోట 5వలైను, గుంటూరు.

దస్తావేజులు పోయినవి

నేను, క్రైప నాగ రాజశేఖర్ గారి భార్య వల్లి సుందరి, 8-6-70/4, ఫ్లాట్ నెం.170, శ్రీనివాసపురం కాలనీ, నాగార్జున హైస్కూల్ వెనుక, వనస్థలిపురం, హయత్నగర్, రంగారెడ్డి, తెలంగాణ-500070, నా తండ్రిగారైన లేటు విష్ణుభట్ల వెంకటేశ్వరశర్మగారి కుమారుడు యజ్ఞ నారాయణశర్మగారి నుండి దఖలు ద.నెం.10085/2014, తేది.19-09-2014, యస్.ఆర్.ఒ. మంగళగిరి ద్వారా గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, నవులూరు శివారు యర్రబాలెం గ్రామ పంచాయితీ ఏరియాలో నవులూరు గ్రామం తాలూకు డి.నెం. 804/ఎ, 804/బి ర్లు, యర్రబాలెం గ్రామం 11వ వార్డు, డోరు నెం. 11-261 సమీపమునగల ఫ్లాట్ నెం.6రులో దక్షిణం వైపు చ.గ.190 లు ఖాళీ నివేశన స్థలము నాకు సంక్రమించినది. సదరు ఆస్థికి లింకు దస్తావేజులు (1) విక్రయ ద.నెం.3443/1993, (2) విక్రయ ద. నెం. 1043/1987, (2) విక్రయ ద.నెం.1165/1970, యస్.ఆర్.ఒ. మంగళగిరి అయివున్నవి. నేను ది. 11-10-2025న ఉదయం 11 గంటలకు సదరు ఆస్థి స్థలము నుండి జిరాక్సు నిమిత్తం యర్రబాలెం, రామాలయం సెంటర్ దగ్గరలోగల జిరాక్సాపుకి వెళ్ళి చూసుకొనగా ఒరిజినల్ లింకు విక్రయ దస్తావేజులు 1043/1987, 1165/1970 పోయినవి. ఎవరికైనా దొరికినచో నాకుగాని, మంగళగిరి రూరల్ పోలీసు వారికి గాని అందజేయవలెను. తగు పారితోషికము ఇవ్వబడును.

మంగళగిరి, **ఇట్లు**
ది.17-10-2025 **క్రైప వల్లి సుందరి**
సెల్ నెం: **8888844971**

GENERAL NOTICE
IN THE COURT OF THE PRL.CIVIL JUDGE(SENIOR DIVISION):: GUNTUR
S.O.P.No.61/2025

Between:
1)Yalavarthi Naga Vardhani ,R/o. 4-107, Thimmapuram, Yadlapadu Mandal, Palnadu Dist., Andhra Pradesh-522233
2)Yeramachu Purnachandra Rao, Rep. by his SPA holder Y.Naga Vardhani, Sister, R/o.Door No.3-28-18/109, GF-2, Vijetha Towers Apartments, 1st lane, Rajendra Nagar, Guntur, Andhra Pradesh-522006
.... Petitioners
AND
1) Indian Post Office, Rep by its Manager, Chandra moulinagar S.0, Guntur, Andhra Pradesh-522007

పై నెంబరు యస్.ఒ.పి.లోని పిటీషనర్లు ,వారి తండ్రి గారు అయిన యరమాచు సుబ్బారావు గారు జీవించి ఉన్న కాలంలో రెస్పాండెంటు వారి వద్ద పొదుపు ఖాతా నెం.4174588067లో డిపాజిట్ చేసిన మొత్తమును రెస్పాండెంటు వారి వద్ద నుండి పొందుటకు వారసత్వ సర్టిఫికేట్ కొరకు దాఖలు చేయగా సదరు పిటీషనులో ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు వగైరాలు ఉంటే తెలుపుకొనవలసినదిగా శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తం ది.06-11-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు ఆక్షేపణలు ఉన్నవారు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది:06-11-2025

ఆర్.వి.కె. ప్రసాద్,
స్నేహలత కూనమనేని,
పిటీషనర్లు తరపు న్యాయవాదులు,
నవభారత్ నగర్ 2వలైను, గుంటూరు.

ప్రకటన
మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి, తెనాలి వారి కోర్టులో
Debtor I.P. No. 47/2026

Ravi kumar Vijay Yadav
... Petitioner/ Debtor
Vs
Tadiboina Murthy and 15 others
.... Respondents

To,
R7 : Taladi Venkat, S/o Munni, Hindu, aged about 48 years, Soft ware, Employee, R/o Flat No. 301, Pramodini Residency, A.S. Rama Rao Road, Vijayawada
R12 : Koratala Gyanendra Prasad, S/o Not known, Hindu, aged about 65 years, Business, R/o Satya Sai Laboratory, Masid Complex, Sivaji Chowk, Tenali.
R16 : Battula Malleswara Rao, S/o Not Known, Hindu, aged about 55 years, Business, R/o Nandulapet, Tenali.

పై నెంబరు Debtor I.P. లో 7, 12, 16 రెస్పాండెంట్లు అయిన మీకు అనేక పర్యాయములు శ్రీ కోర్టు ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్న కారణంగా సదరు కోర్టువారు ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసులు పంపమని ఆర్డరు వేస్తూ ది. 25-10-2025వ తేదీకి వాయిదా వేసినారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, లేక మీ అడ్వకేటుగారి ద్వారా గానీ శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల పై నెంబరు గల Debtor I.P.ని మీపరోక్షమున విచారించి తీర్మానించ ˇగలరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 25-10-2025

టి.శ్రీలక్ష్మి,
పిటీషనరు తరపు న్యాయవాది,
తెనాలి. సెల్ : 9704570018

Suit Summons
IN THE COURT OF THE I ADDL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
O.S. No.700/ 2021

Between :
UCO Bank,Main Branch, 9/1Arundelpet, Guntur City, Rep. By its Chief Manager
..... Plaintiff
And
Santanu Benerjee. □. Defendant
To,
Santanu Benerjee, S/o. Mridul Kanti Benerjee, R/o. 9-3, Turpu Bazaar, Gorantla, Guntur, 522034.

పై నెంబరు దావాలో వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టువారు ది: 22-10-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:22-10-2025

శానం పద్మజ,
వాది తరపు అడ్వకేట్, గుంటూరు.

Suit Summons
IN THE COURT OF THE VI ADDL. CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
O.S.No.696/2021

Between:
UCO Bank,Main Branch,9/1 Arundelpet, Guntur City, Rep. By its Chief Manager
□.Plaintiff
And
Megeru Mary. □..Defendant
To,
Megeru Mary, W/o. Late Padma Rao,R/o. 4-16-231/1, 1st Line, Bharath Pet, Guntur.

పై నెంబరు దావాలో వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది: 27-10-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:27-10-2025

శానం పద్మజ,
వాది తరపు అడ్వకేట్, గుంటూరు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ఒంగోలు
OS No : 163/12

Between
పిన్నింటి శ్రీనివాస్ ...వాది
వర్సెస్
పిన్నింటి రాములు (డైడ్) మరియు వగైరాలు
....ప్రతివాదులు

To
D6) దన్నాన శ్రీనివాస్ వయస్సు 50 సంవత్సరాలు హిందూ,
D7)దన్నాన కావ్య D/o శ్రీనివాస్ వయస్సు 25 సంవత్సరాలు, హిందూ,
D8)దన్నాన శ్రావ్య D/o శ్రీనివాస్ వయస్సు 22 సంవత్సరాలు హిందూ,
D9) దన్నాన సాయి S/o శ్రీనివాస్ వయస్సు 21 హిందూ,
పై వారి అందరినివాసం: ఇందిరా ప్రియదర్శిని కాలనీ సంగడిగుంట, 2వ లైను, గుంటూరు,

పై నెంబర్ కేసులో మీకు ఎన్నిసార్లు సూట్ నోటీసులు పంపియున్నానూ మీరు తీసుకొనక ఉద్దేశపూర్వకంగా తిప్పిపంపినందున శ్రీయుత కోర్టు వారు మీకు ఈపేపర్ ప్రకటన ద్వారా సూట్ నోటీసులు పంపమని ఆర్డర్ వేసియున్నారు. వాయిదా తేది 03-11-2025 కావున ఆరోజుఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా అడ్వకేట్ గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై పై కేసులో మీకు గల ఆక్షేపణలు తెలపగలరు లేనియెడల మీ పరోక్షమున కేసు తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది : 03-11-2025 ఇట్లు
యడవల్లి రామకృష్ణ
అడ్వకేట్
ఒంగోలు, ప్రకాశం జిల్లా



సత్తెనపల్లిలో బస్సులు కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులు

మోడీ సభకు బస్సులు..

గంటల తరబడి ప్రయాణికుల అగచాట్లు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఆర్టీసీ బస్సులన్నింటినీ గురువారం కర్నూరులో జరిగిన మోడీ సభకువ తరలించడంతో స్థానిక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సత్తెనపల్లి ఆర్టీసీ డిపో నుంచి సుమారు 25 బస్సులు మోడీ సభకు తీసుకెళ్లారు. ఆర్టీసీ అద్దె బస్సులను మాత్రమే ఉంచారు. జిల్లా మొత్తంగా 170 బస్సులను తరలించారు. దీంతో వివిధ మార్గాల్లో అరకొర బస్సులు ఉండటంతో బస్సులు ప్రయాణికులతో కిక్కిరిస్తాయి. ప్రయాణికులు బస్సుల కోసం గంటల కొద్ది పడిగాపులు పడ్డారు. మరికొందరు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించారు.



ఆయేషా సుల్తానాకు అబ్దుల్ కలాం సేవా పురస్కారం

ప్రజాశక్తి - మాచర్ల

అబ్దుల్ కలాం 95వ జయంతిని పురస్కరించుకొని అబ్దుల్ కలాం సేవా సమితి వారి అబ్దుల్ కలాం సేవా పురస్కారాన్ని యూటిఎఫ్ నాయకులు, పల్నాడు డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ ఏపీ.యన్.జి.సి షేక్ ఆయేషా సుల్తానా అందుకున్నారు. కలాం ఆశయాలను, సేవా తత్పరతను ముందుకు తీసుకెళుతూ పర్యావరణ పరిరక్షణ కోసం చేస్తున్న కృషికి గాను ఈ అవార్డుకు ఎంపికయ్యారు. మాచర్లలోని వివిఎన్ గార్డెన్స్‌లో జరిగిన జయంతి ఉత్సవాల్లో అయేషాసుల్తానాను సేవా సమితి వ్యవస్థాపకులు షేక్ పాషా వలీ, మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ మదర్ సాహెబ్, గురజాల మున్సిపల్ ఛైర్మన్ బడే జాని, ప్రొఫెసర్ మాడభూషి సంపత్ కుమార్, గుర్రం సుశీల్ జాషువా, డాక్టర్ నూరి పర్వీన్, ప్రముఖ పాత్రికేయులు ప్రభు, రిటైర్డు డిప్యూటీ డిఈఓ గాదే రామకృష్ణ సన్మానించారు. టిడిపి నాయకులు బంగ రమణ, ప్రతిభ కళాశాల ప్రిన్సిపల్ నాగుర్ వలీ, కృష్ణవేణి కళాశాల ప్రిన్సిపల్ వెంకట్రామయ్య పాల్గొన్నారు.

ఫలితాల్లో గతేడాది ఒరవడినే కొనసాగించాలి : డిఇఒ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు కృషి చేయాలని, మెరుగైన ఫలితాల కోసం రోజు కనీసం రెండు గంటలు స్టడీ అవర్స్ నిర్వహించాలని ఉపాధ్యాయులను డిఇఒ ఎల్.చంద్రకళ ఆదేశించారు. నకరికల్లు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, చల్లగుండ్ల జెడ్‌పి పాఠశాలను డిఇఒ గురువారం సందర్శించారు. 10వ తరగతి విద్యార్థినులతో మాట్లాడి వారికి అందిస్తున్న బోధనా పద్ధతులను, సబ్జెక్టుల వారీగా వారి ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి యొక్క అభ్యాస స్థాయిని బట్టి రోజువారీ ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ప్రిన్సిపాల్స్‌కు సూచించారు. గతేడాది 10 తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించిన విషయం గుర్తు చేస్తూ ఈ విద్యా సంవత్సరంలోనూ అదే ఒరవడిని కొనసాగించాలన్నారు.

కనిపించిందా స్థలం.. కాజేయడమే తక్షణం!

యథేచ్ఛగా అక్రమ రిజిస్ట్రేషన్లు - పోలీస్‌స్టేషన్లు, కార్యాలయాలచూట్టూ బాధితుల ప్రదక్షిణలు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఒక స్థలాన్ని వాస్తవ యజమానికి తెలియకుండా వేర్వేరు సర్వే నంబర్లతో అక్రమ రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. ఇది అక్రమార్కులకు కాసులు వర్షం కురిపిస్తుండగా, కొనుగోలుదార్లు మాత్రం తీవ్రంగా నష్టపోతున్నారు. ఘర్షణలు, వివాదాలకు దారితీస్తున్నాయి. ఇలాంటివే ఇటీవల పట్టణ పరిధిలోని రాగన్నపాలెం, సూదివారిపాలెం తదితర ప్రాంతాల్లో వెలుగు చూశాయి.

రాగన్నపాలెంలో 1947లో 2496/1947గా రిజిస్టేషన్ జరిగిన 4 సెంట్ల స్థలానికి చెందినవారు మరో వార్డులో ఉండటాన్ని కొన్ని సంవత్సరాలుగా గమనించిన పక్క స్థలం వారు 2022లో కొంత భూమిని రిజిస్టేషన్ డాక్యుమెంట్ నం. 4045/ 2022గా రిజిస్టేషన్ చేయించుకున్నారు. అంతకు ముందే అదేస్థలం రిజిస్ట్రేషన్ నం.5059 /2007గా మరొకరికి రిజిస్టర్ అయ్యింది. 2007లో జరిగిన రిజిస్ట్రేషన్ స్థలాన్ని 2015లో రిజిస్ట్రేషన్ నం.20170/2015తో అదే స్థలానికి రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఇంతటితో ఆగకుండా డాక్యుమెంట్



రాగన్నపాలెంలో ఆక్రమణకు గురైనట్లు ఫిర్యాదు చేయబడిన స్థలం

నం. 2869/2012తో మరో రిజిస్ట్రేషన్ కూడా చేశారు. అంటే ఒకే స్థలానికి 4 రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఇన్ని రిజిస్ట్రేషన్లున్న ఈ స్థలానికి మరో కొంత మంది ఆక్రమించి తమదంటే తమదని కొత్తగా ఆక్రమించబోతున్నారు. ఇది తెలిసిన అసలు యజమానులు పోలీసులను ఆశ్రయించడంతో అక్రమ రిజిస్ట్రేషన్ల విషయం వెలుగు చూసింది. అయితే ఈ వ్యవహారాలన్నీ సబ్‌రిజిస్ట్రేషన్ అధికారి వద్దకెళ్లి తేల్చుకోవాలని పోలీసులు చెప్పగా ఆ అధికారి వద్దకెళ్తే కోర్టుకెళ్లాలంటున్నారని బాధితులు వాపోతున్నారు. మూడేళ్లుగా తమ సమస్య పరిష్కారం కావడం లేదని అంటున్నారు. చాకలి కాలనీలో 6 సెంట్లను 1984లో కొనుగోలు చేయగా దాన్ని ఇతరులు ఆక్రమించారని సూదివారిపాలేనికి చెందిన ఝాన్సీరాణి ఇటీవల పల్నాడు జిల్లా ఎస్పీ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. కరోనా కాలంలో తన భర్త చనిపోయాడని, రెండు నెలల కిందట తాను స్థలాన్ని చూడ్డానికి వెళ్లగా అందులో బాణావత్ కోటేశ్వరరావు నాయక్ అనే వ్యక్తి గుడిని నిర్మించి బోర్డు పెట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

రిజిస్ట్రేషన్ చేయడమే మా పని

అయితే ఈ వ్యవహారాలపై చిలకలూరిపేట సబ్‌రిజిస్ట్రార్‌ను వివరణ కోరగా రిజిస్ట్రేషన్లు చేయడమే తమ వంతని, వాటిని సవరించే అధికారం లేదని చెప్పారు. వివాదాలేమైనా ఉంటే కోర్టులో తేల్చుకోవాల్సిందేనని స్పష్టం చేశారు.

సిపిఆర్ ద్వారా సాధారణ స్థితికి గుండె పనితీరు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గుండె పోటుకు గురైన వారిని సిపిఆర్ ద్వారా రక్షించే అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలని వివేకానంద బ్రైన్-హార్ట్ హాస్పిటల్ అధినేత, ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ శాఖమూరి బాజిబాబు అన్నారు. నరసరావుపేట మండలం కేసానుపల్లిలోని ఎంఎఎం కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్, రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన సిపిఆర్‌పై అవగాహన సదస్సులో డాక్టర్ శాఖమూరి బాజిబాబు హాజరయ్యారు. సిపిఆర్ పద్ధతులను ప్రాక్టికల్ డెమో ద్వారా విద్యార్థులకు చూపించి, అత్యవసర పరిస్థితుల్లో ఎలా ప్రాణాలను కాపాడవచ్చో విద్యార్థులకు ప్రయోగాత్మకంగా వివరించారు. గుండె పోటుకు గురైన వారి ప్రక్కన ఉన్న వారు తక్షణ స్పందనగా సిపిఆర్ విధానం ద్వారా గుండె పనితీరు కొంత సాధారణ స్థితికి తీసుకురావచ్చొన్నారు.



చాలా సందర్భాల్లో రోగికి తక్షణ వైద్య సహాయం అందే వరకు ప్రాణాలు కాపాడేందుకు సిపిఆర్ మంచి ప్రయత్నమన్నారు. రెడ్‌క్రాస్ పల్నాడు జిల్లా మేనేజింగ్ సభ్యులు డాక్టర్ ఎల్.సృజన మాట్లాడుతూ సిపిఆర్ శిక్షణ ప్రతి ఒక్కరికి అవసరమని, అత్యవసర పరిస్థితుల్లో ఇలాంటి నైపుణ్యాలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు. అనంతరం డాక్టర్ బాజిబాబు, డాక్టర్ ఎల్.సృజనను కళాశాల ఛైర్మన్ ఎం.ఆర్ శేషగిరిరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రసాదరావు సత్కరించారు.



వైసిపి కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ : వైసిపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ, పల్నాడు జిల్లా వైసిపి అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి భార్య రమ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని స్థానిక 30వ వార్డులో గురువారం చేపట్టారు. ప్రజల వద్ద నుంచి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలను సేకరించారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ బోయ రఘురామిరెడ్డి, వైసిపి పట్టణ అధ్యక్షులు పోలా శ్రీనివాసరావు, మాచర్ల సుందర్రావు, పోతిరెడ్డి కోటిరెడ్డి, గొట్టం బ్రహ్మారెడ్డి, భాస్కర్‌రెడ్డి, వేల్పుల గురవయ్య, జలీల్, అనంతరావమ్మ, బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

రచ్చబండలో పాల్గొన్న విడదల రజిని

మెడికల్ కాలేజీలను పిపిపికి ఇవ్వడానికి వ్యతిరేకంగా ప్రజల నుండి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక 10వ వార్డులో గురువారం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమానికి మాజీ మంత్రి విడదల రజినీ హాజరై మాట్లాడారు. జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు, కార్పొరేట్ సంస్థలకు అమ్మేందుకు చంద్రబాబు యత్నిస్తున్నారని, దీన్ని వ్యతిరేకిస్తూ ప్రజల నుండి సంతకాలు సేకరిస్తున్నామని చెప్పారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి సంతకాలు సేకరించే కార్యక్రమాన్ని రజిని ప్రారంభించారు. నాయకులు దరియావలి, కె.శ్రీకాంత్, సయ్యద్ జమీర్, షేక్ హమద్, సుభాని, మిరాభి, ఇసుబ్ అలీ, పాల్గొన్నారు.



కోండవీడు కోటలో ట్రెక్కింగ్, బోటింగ్‌పై దృష్టి

ప్రధాన రహదారితో ఘాట్‌రోడ్డును కలుపుతాం : పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్ర రాజధాని అమరావతికి అతి సమీపంలోని పర్యాటక ప్రాంతమైన కొండవీడు కోటను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలూ తీసుకుంటామని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అన్నారు. కోట అభివృద్ధికి అటవీ శాఖ, పర్యాటక శాఖల నుంచి అనుమతులు, నిధులు కోరుతున్నామని, పరిశ్రమల సీఎస్సార్ నిధులను ఉపయోగించుకునే అవకాశాలు పరిశీలిస్తున్నామని చెప్పారు. కొండవీడు కోటను జిల్లా కలెక్టర్ గురువారం సందర్శించారు. కోటకు చేరుకునే ఘాటు రోడ్డు అద్భుతంగా ఉందని, ఘాటు రోడ్డును ప్రధాన రహదారులతో కలిపే రోడ్డు మార్గం మరమ్మతులను త్వరలోనే పూర్తి చేస్తామని చెప్పారు. కాయకింగ్, ట్రెక్కింగ్, బోటింగ్ కోసం వస్తున్న పర్యాటకులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంపై దృష్టి సారించాలన్నారు. వీటితో పాటూ నైట్ క్యాంపింగ్‌ను అందుబాటులోకి తెస్తామన్నారు.

6 నెలల్లో పాత కోటయ్య గుడికి మెట్లదారి

కోటప్పకొండ పాత కోటయ్య గుడికి 6 నెలల్లో మెట్ల దారి ఏర్పాటు చేస్తామని కలెక్టర్ చెప్పారు. కోటప్పకొండను సందర్శించిన సందర్భంగా ఎకో పార్కు, చిల్డ్రన్స్ పార్కు,



నగరవనాలను పరిశీలించారు. రానున్న కార్తీక మాసం, సంక్రాంతి, శివరాత్రి పర్వదినాలను పురస్కరించుకుని కోటప్పకొండకు వచ్చే వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. కోటప్పకొండపై ఆధ్యాత్మిక పర్యాటకంతో పాటూ ఎకో టూరిజం, సైట్ సీయింగ్ వంటి ఆహ్లాదక పర్యాటకానికి అవకాశాలున్నాయని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి కృష్ణప్రియ, ఆర్డీఓ కె.మధులత, కోటప్పకొండ ఆలయ ఇఓ చంద్రశేఖర్, జిల్లా దేవదాయ శాఖాధికారి పాల్గొన్నారు.

బడా కంపెనీలకు భూములు ఇస్తారు కానీ...

పేదవాడికి రెండు సెంట్లు స్థలం ఇవ్వరా?



మైక్ ప్రచారాన్ని ప్రారంభించి, మాట్లాడుతున్న నేతాజీ

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ
నేటి ధర్నాను జయప్రదం చేయాలని పిలుపు

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

వందల ఎకరాలు బడా కంపెనీలకు ధారాదత్తం చేస్తారు కానీ, పేదల నివాస స్థలానికి రెండు సెంట్లు స్థలం ఇవ్వరా అని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై నేతాజీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లిలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ, మంగళగిరిలో శుక్రవారం ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో మైక్ ప్రచారాన్ని కుంచనపల్లి అంబేద్కర్ సెంటర్ వద్ద నేతాజీ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల ప్రచారంలో అనేక ఉచిత వాగ్దానాలు చేసిందని అన్నారు. మంగళగిరి నియోజక వర్గంలో ఇప్పుడు మంత్రిగా ఉన్న నారా లోకేష్ యువగళం పేరుతో పాదయాత్రలో ఇళ్లు లేని నిరుపేదలందరికీ ఇంటి స్థలం ఇస్తానని వాగ్దానం చేశారని అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో 20వేల మంది లబ్ధిదారులు ఉన్నట్టు సాక్షాత్తు నారా లోకేష్ ఆనాడు ప్రకటన చేశారని, అధికారంలోకి వచ్చిన తరువాత చేసిన వాగ్దానాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రాష్ట్రంలోనే మంగళగిరి నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా చేస్తానని చెప్పిన లోకేష్ హామీలు అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. తాడేపల్లి పట్టణ ప్రాంతంలోని సీతానగరంలో 2500 కిలోమీటర్లు పాదయాత్ర సందర్భంగా, అసైన్డ్, ఫారెస్ట్, కొండ పోరంబోకు, పోరంబోకు స్థలాల్లో నివాసముంటున్న అర్హులైన పేదలందరికీ రెగ్యులేషన్ చేసి, ఇళ్ల పట్టాలు, ఇళ్ల స్థలాలు ఇస్తామని శిలా ఫలకం వేశారన్నారు. ఇది మంచి ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వం, లోకేష్ పేదలకు ఇళ్ల స్థలాలు ఎందుకు ఇవ్వరు అని అన్నారు. ఈ నెల మూడవ తారీకు నుండి నియోజకవర్గంలో ఇంటి స్థలం లేని నిరుపేదలందరికీ ఇంటి స్థలం పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇవ్వాలని సిపిఎం పేదల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు. స్థానికంగా తాడేపల్లి ప్రాంతంలోని ప్రభుత్వ భూములు ఉన్నాయని అవి పేదలకు ఇవ్వటంలో పాలక పక్షాలు తాత్సారం చేస్తున్నాయన్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం పోరాటం చేస్తుందన్నారు. అనంతరం తాడేపల్లి రూరల్ గ్రామాలైన ప్రాతూరు, గుండి మెడ, చిర్రావూరు, మెల్లంపూడి, వడ్డేశ్వరం, ఇప్పటం, కొలనుకొండ తదితర గ్రామాలలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని విస్తృత మైక్ ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, నాయకులు కాజా వెంకటేశ్వరరావు, సిపిఎం సీనియర్ నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, అమ్మిశెట్టి రంగారావు, నాగపోగు విజయరాజు, అమ్మిశెట్టి సుధాకర్, సాంబశివరావుతదితరులు పాల్గొన్నారు.

కెఎస్ఎం పాఠశాలలో పౌష్టికాహారంపై అవగాహన

ప్రజాశక్తి-తెనాలిరూరల్

బాల్యవివాహాలపై విద్యార్థినిలు ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సిడిపిఓ విజయగౌరి అన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం చెంచుపేట కోగంటి శివయ్య మున్సిపల్ ఉన్నత పాఠశాల, కొలకలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రీయ పోషణ్ మాసం, అంతర్జాతీయ బాలిక దినోత్సవ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కెఎస్ఎం, కొలకలూరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కె రాజారెడ్డి, ఎం నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొని బాలికా విద్య ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం సిడిపిఓ విజయ మాట్లాడుతూ మహిళలకు 18 ఏళ్ళు, పురుషులకు 21 ఏళ్ళు నిండకుండా వివాహాలు జరపడం చట్టరీత్య నేరమన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్, మహిళ రక్షణ, సైబర్ నేరాలపై అత్యవసర హెల్ప్ లైన్ నంబర్లపై సెక్టార్-2 వై నాగమణి కొలకలూరు సూపర్వైజర్ కె వెంకటలక్ష్మి కిషోరీ బాలికలకు అవగాహన కల్పించారు. కొలకలూరు హెల్త్ సూపర్వయిజర్ ప్రసన్న, సెక్టార్-2 అంగన్వాడీ కార్యకర్తలు జి కళాదరి, వై ఎల్ సునీత, కె రహేళమ్మ, జి లావణ్య , కె జయలక్ష్మి పాల్గున్నారు.

జీతాలు వెంటనే చెల్లించాలి : సిఐటియు

ప్రజాశక్తి- తాడేపల్లి

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న శానిటరీ కార్మికులకు పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు ప్రభుత్వ అధికారులను కోరారు. గురువారం తాడేపల్లి తాసిల్దార్ డి సీతారామయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూగత నాలుగు మాసాలుగా జీతాలు అందక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇస్తున్న అతికొద్ది వేతనమైన రూ.6వేలను నాలుగు నెలలుగా చెల్లించకపోవడం అన్యాయమని చెప్పారు. కనీసం రూ 10,000 జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాఠశాల శానిటరీ వర్కర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో అధ్యక్ష కార్యదర్శులు వలపర్ల మరియమ్మ, మేరీ ప్రమీల ఆధ్వర్యంలో తాడేపల్లి ఎమ్మార్వో కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్తమ్మ, టి లక్ష్మి,అమీర్,సుధారాణి, ఈశ్వరమ్మ, ప్రసన్న,సుధా, నవనీతం, శోభారాణి, రెడ్డి నాగలక్ష్మి,సుజాత, నాగమణి పాల్గొన్నారు.


317వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి : తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు గురువారం నాటికి 317 వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో సి హెచ్. పిచ్చయ్య, దామవరపు నాగేశ్వరావు, ముసలా సాంబశివరావు, మల్లె గురవయ్య, బొందలపాటి సూర్యప్రకాష్ కూర్చున్నారు. దీక్షలను నాయకులు కేస్టీవెన్, ఎన్ సుబ్బారావు, తుపాకుల నాగేశ్వరావు, ఎంఆశీర్వాదం, వై సాంబశివరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయమైన ఈ సమస్య పట్ల ప్రభుత్వం అలసత్వం వహించడం సరైనది కాదని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే మంత్రి నారా లోకేష్ జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వైద్యశిబిరం

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్‌లోని సంఘ కార్యాలయంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంప్‌ను జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్‌కె. ఖాజావలి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి, ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సంఘం చేసే పలు సేవాకార్యక్రమాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో పెన్షనర్లు, ఉద్యోగుల కోసం మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలని సూచిం చారు. దానికి తను వంతు సహకారం అందిస్తానని తెలిపారు.ఈ మెడికల్ క్యాంపులో డాక్టర్ రామలింగారెడ్డి కంటి హాస్పిటల్, కాస్వి డెంటల్ క్లినిక్ వారు, బీ.పి., షుగర్ ,పలు రక్తం పరీక్షలు నిర్వహించి సభ్యులకు పలు ఆరోగ్య సూచనలు, చిట్కాలు తెలియజేసి, సందేహాలు నివృత్తి చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు సి.హెచ్.వెంకటేశ్వర్లు, కార్యదర్శి కె.లూర్దిరెడ్డి, రాష్ట్ర ట్రెజరర్ పి.నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి సంపత్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఎ. సుబ్బారావు, ఎం.ఎస్.నాగేంద్రం, కె.మురళీ, సంయుక్త కార్యదర్శులు ఐ.సాయిబాబు, పెదమస్తాన్, ఇంకా కార్యవర్గ సభ్యులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు చేయించుకుంటున్న డిఆర్ఒ

ఏసీ కాలేజీలో సూపర్ జిఎస్టిపై ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు


వస్త్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్

జిఎస్‌టి 2.0పై వినియోగదారులకు పూర్తి అవగాహన కల్పించేందుకు ఏసీ కాలేజి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సూపర్ సేవింగ్స్ గుంటూరు ఉత్సవ‌ను జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, డిప్యూటీ మేయర్ షేక్.సజీలతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 19వ తేదీ వరకు ఉత్సవ్ జరుగుతుందని, ప్రతిరోజు రాత్రి 9 గంటల వరకు ఎగ్జిబిషన్, అమ్మకాలు జరుగుతాయన్నారు. ఒక గృహంలో వంటగదిలో అవసరమయ్యే పచ్చళ్ళు, పొడులతో సహా గృహోపకరణాలు, క్రీడాపరికరాలు, జిమ్ ఫిట్నెస్, సోలార్, బుక్స్ స్టేషనరీ, కెమిస్ట్ డ్రగ్గిస్ట్, వ్యవసాయ పరికరాలు, పురుగు మందులు, అన్ని రకాల ఎలక్ట్రానిక్స్ వస్తువులు, వాహనాలు, ట్రాక్టర్లు తదితర దాదాపు 70 స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున వినియోగదారులు జిఎస్‌టి తగ్గింపు ప్రయోజనాలను వినియోగించుకోవాలని కోరారు. జిఎస్‌టి తగ్గింపుతో అన్ని వర్గాలకు గొప్ప ఊరట లభించిందని చెప్పారు.కార్యక్రమంలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, జీఎస్టీ జాయింట్ కమిషనర్ బి.గీతామాధురి, జిఎంసి అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, జిఎస్‌టి సహాయ కమిషనర్ ఆర్.అనసూయ, మల్లిఖార్జునరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెట్టుబడి వ్యయం తగ్గించేలా రైతులకు అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో వ్యవసాయ, ఉద్యాన , పాడి పరిశ్రమ రంగాల్లో పెట్టుబడి వ్యయం తగ్గించి, దిగుబడుల ద్వారా అధిక ఆదాయం సాధించేందుకు అవలంబించాల్సిన పద్ధతులపై రైతులకు విస్తత స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా తెలిపారు. గురువారం కలక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక , మైక్రో ఇరిగేషన్ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో వ్యవసాయ , ఉద్యాన పంటల సాగు వివరాలు , దిగుబడి , సాగు ప్రోత్సాహానికి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు , రాయితీల వివరాలను , పంటల వారీగా సాగు పెట్టుబడి , దిగుబడి వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వ్యవసాయ , ఉద్యాన శాఖాధికారులు జిల్లా కలెక్టర్‌కు తెలియజేశారు.అదే విధంగా పశు సంవర్ధక శాఖ ద్వారా పశువులకు అందిస్తున్న పశుగ్రాసం వివరాలు , వైద్య సేవలు , పాడి పరిశ్రమ ద్వారా రైతులు పొందుతున్న ఆదాయ వివరాలను పశు సంవర్ధక శాఖాధికారులు తెలియజేశారు. జిల్లాలో మైక్రో ఇరిగేషన్ ద్వారా రాయితీతో రైతులకు అందించిన స్ప్రింకర్లు, డ్రిప్ యూనిట్ల వివరాలను ఏపిఎంఐపి అధికారులు తెలియజేశారు. జిల్లాలో ఖరీఫ్ 2025-26 సీజన్‌లో వ్యవసాయ, అనుబంధ రంగాలు నిర్దేశిత లక్ష్యాల మేరకు స్పష్టమైన అభివద్ధి సాధించేలా అధికారులు కషి చేయాలని సూచించారు. సమీక్షలో జిల్లా వ్యవసాయ అధికారి అయితా నాగేశ్వర రావు, జిల్లా ఉద్యాన అధికారి రవీంద్ర బాబు, పశు సంవర్ధక శాఖ జెడిప సత్యనారాయణ , ఏపీఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ వజ్రశ్రీ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ అవసరం

ప్రజాశక్తి-గుంటూరు

బాలికలకు సర్వైకల్ క్యాన్సర్ వాక్సినేషన్ అవసరమని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. గురువారం నగరంలోని విజ్ఞాన్ కళాశాలలో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. రోటరీక్లబ్ సమాజంలోని అనేక రుగ్మతలను రూపు మాపడానికి విశేష కృషి చేస్తుందన్నారు. పోలియో నిర్మూలన, క్యాన్సర్ నివారణ వంటి అంశాలపై రోటరీ చేస్తున్న సేవలు ఆదర్శనీయమన్నారు. జబ్బులు వచ్చిన తర్వాత నివారణకు వైద్యం తీసుకునే కన్నా జబ్బులు రాకుండా జాగ్రత్త పడటం ఉత్తమమని, సర్వైకల్ క్యాన్సర్ వ్యాధి బారిన పడకుండా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 1332 మంది బాలికలకు వ్యాక్సిన్ వేయటం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ 3150 గవర్నర్ డాక్టర్ శివరాంప్రసాద్, రోటరీక్లబ్ పూర్వ గవర్నర్ డాక్టర్ రవి వడ్లమాని, రెడ్‌క్రాస్ రాష్ట్ర శాఖ కోశాధికారి రామచంద్రరాజు, రోటరీక్లబ్ ప్రతినిధులు వందన్ భల్ల, వీరేంద్ర మెహతా, రోటరీ ఇన్నర్ వీల్ ప్రతినిధి ఎల్.సరిత, రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు అధ్యక్షులు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నేడు జిఎంసి కార్మికులు, ఉద్యోగులకు ప్రత్యేక గ్రీవెన్స్

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో విధులు నిర్వహించే ప్రజారోగ్య, ఇంజినీరింగ్ కార్మికులు, ఉద్యోగులు తమ సమస్యలపై ఫిర్యాదులు, అర్జీలు అందించేందుకు నేడు సాయంత్రం 3గంటల నుండి 4 గంటల వరకు ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. జిఎంసికి చెందిన వివిధ విభాగాల వారీగా కార్మికులు, ఉద్యోగులు వినియోగించుకోవాలని కోరారు.

విద్యుత్ విజిలెన్స్ అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి తెనాలి రూరల్

విద్యుత్ విజిలెన్స్ పర్యవేక్షక ఇంజనీర్ వివి చిరంజీవి, ఆపరేషన్ విభాగ పర్యవేక్షక ఇంజనీర్ సిహెచ్ రమేష్ ఆధ్వర్యంలో గురువారం తెనాలి రూరల్ సెక్షన్ పరిధిలోని కొలకలూరు, గుడివాడ, కోపల్లె, సంఘం జాగర్లమూడి, కంచర్లపాలెం, కఠెవరం, నందివెలుగు గ్రామాలలో విస్తృత తనిఖీలు చేపట్టారు. తనిఖీలలో విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న నలుగురికి రూ.80వేలు, అలాగే పరిమితికి మించి లోడును వినియోగిస్తున్న 34 మందికి రూ.1.46 లక్షల అపరాధ రుసుము విధించారు. విద్యుత్ చౌర్యం నేరమని, అక్రమ వినియోగంపై 9440812263, 9440812361 నెంబర్లకు నేరుగా కానీ, వాట్సప్ ద్వారా సమాచారం ఇవ్వవచ్చునని తనిఖీ బృందం వెల్లడించింది. తనిఖీలలో డిఇఇ కె రాజశేఖర్, డిటిపి (విజిలెన్స్) డిఇఇలు ఎన్ మల్లికార్జునరావు, కె రవికుమార్, ఎస్ శ్రీనివాసరావు, ఆపరేషన్స్ విభాగం ఎఇ టి వీర వెంకటరావు, యు శివశంకర్, కె కోటేశ్వరరావు, ఎం సతీష్ కుమార్ పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి - కొల్లిపర : చోరీ కేసులో ఓ యువకుడ్ని పోలీసులు అరెస్ట్ చేశారు. కొలిపర ఎస్ఐ కోటేశ్వరావు తెలిపిన వివరాలు ప్రకారం కొల్లిపర గ్రామానికి చెందిన షేక్ ఫేక్ ఫేషావలి 12వ తేదీ రాత్రి కొల్లిపర గ్రామంలో వరుస దొంగతనాలకు పాల్పడగా జొన్నల జాన్ రెడ్డి పుల్లారావు విద్యాసాగర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేశారు. బుధవారం రాత్రి నిందితుడు ఇంట్లో ఉన్నాడనే సమాచారంతో అరెస్టు చేసి, దొంగలించిన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ముద్దాయిని కోర్టుకు అప్పగించినట్లు ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు.

మహానాడులో చోరీ

ప్రజాశక్తి- తాడేపల్లి : మహానాడులోని సిపిఎం కార్యకర్త పల్లంట్ల రామచంద్రరావు ఇంట్లో బుధవారం తెల్లవారు జామున దొంగలు పడ్డారు. తలుపులు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించిన దొంగలు బీరువాలో ఉన్న కిలో వెండి, 40 వేల నగదు, 5 గ్రాములు బంగారం దొంగలు ఎత్తుకెళ్లారు. శుభకార్యం కోసం ఇంటికి తాళం వేసి అందరూ విశాఖపట్నం వెళ్ళిన సందర్భంగా ఈ దొంగతనం జరిగింది. బాధితులు తాడేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుంతలమయంగా అచ్చంపేట రోడ్డు



గుంతలమయమైన అచ్చంపేట రహదారి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

స్థానిక అచ్చంపేట రోడ్డు అధ్వానంగా తయారైంది. అచ్చంపేట రోడ్డు, సాయి కృష్ణ థియేటర్ రైల్వే గేటు మధ్యలో రోడ్లు మొత్తం గుంతలమయమై పాడైపోయింది. ఈ రోడ్లో మండేపూడి మహబూబ్బి ఇంటి వద్ద మరియు ప్రభుత్వ జూనియర్ కాలేజీ సమీపంలో రోడ్డుపై పెద్ద పెద్ద గుంటలు ఏర్పడ్డాయి. ఈ రోడ్డు క్రోసూరు, అచ్చంపేట, మాదిపాడు మీదుగా కృష్ణా నది దాటి ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట వరకు ప్రయాణ మార్గంగా ఉంది.దీంతో నిత్యం రద్దీగా ఉంటోంది. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం సత్తెనపల్లి పట్టణంలో నుండి పొలాలకు వెళ్లే వ్యవసాయ కూలీలకు ప్రభుత్వ జూనియర్ కాలేజీకి, ఆ ప్రక్కనే ఉన్న జిల్లా పరిషత్ సుగాలి కాలనీ హైస్కూల్‌కు వెళ్లే విద్యార్థులకు వెళ్లాలంటే ప్రాణ సంకటంగా మారుతోంది. ఇటీవల ఈ రోడ్డుపై ఎదురెదురుగా వచ్చే వాహనాలు గుంటలు దాటుతుండగా రెండుసార్లు ప్రమాదాలు జరిగాయి. పలువురికి గాయాలయ్యాయి. ఈ గుంటల వల్ల బస్సులు, లారీలు, ఆటోలు , ద్విచక్ర వాహనదారులకు, వ్యవసాయ కూలీలకు, విద్యార్థులకు తీవ్ర ఇబ్బందికరంగా ఉన్నది. ఎటువంటి ప్రాణం నష్టం జరగకముందే సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు మరమ్మతులు చేపట్టే ప్రజల ప్రాణాలు కాపాడాలని స్థానిక ప్రజలు షేక్ సాయిబా, మండెపూడి మహబూబ్ బి, షేక్ జరీనా, షేక్ కైరున్, గుంటూరు జాన్ బి, రాజ్యం, షేక్ కతిజాబి, తదితరులు కోరుతున్నారు.

ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆంధ్రప్రదేశ్ శాఖా ఉపాధ్యక్షులుగా దివ్వెల

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్



దివ్వెల శ్రీనివాసరావు

ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ, ఆంధ్రప్రదేశ్ శాఖ ఉపాధ్యక్షులుగా సత్తెనపల్లి చెందిన ఆర్యవైశ్య నాయకులు న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావును నియమించారు. రాష్ట్ర అధ్యక్షులు దేవతి భగవన్నారాయణ ఇటీవల ప్రకటించారు. దివ్వెల శ్రీనివాసరావు ఇప్పటి వరకు ఆర్య వైశ్య సంఘాల్లో చేసిన విశిష్ట సేవలను గుర్తించి ఈ పదవిని ఇచ్చినట్లు తెలిపారు. ఉపాధ్యక్షులుగా నియమితులైన దివ్వెల శ్రీనివాసరావును పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు అభినందించారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-ఈపూరు

నేడు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మధ్యాహ్నం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎ.ఉమాదేవి గురువారం తెలిపారు. సమావేశానికి మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని తెలిపారు.



మాట్లాడుతున్న అధికారులు

పారిశుధ్యంపై వివోలకు శిక్షణ

ప్రజాశక్తి - క్రోసూరు

గ్రామాలలో పారిశుధ్యం నిర్వహణపై డ్వాక్రా గ్రూపులలోని వివోలకు గురువారం శిక్షణ ఇచ్చారు. తడి. పొడి చెత్త వేరు చేయుటలో, ఎస్ డబ్ల్యూ పి సి షెడ్ వద్ద వర్మి ఎరువు తయారు చేయడంపై శిక్షణ ఇచ్చినట్లు ఎంపీడీవో జి.రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపడినప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, ఆ దిశగా ప్రతి ఇంటింటికీ వెళ్లి పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేసి పారిశుధ్యం మెరుగుకు కృషి చేయాలన్నారు. ఈ శిక్షణ క్రోసూరు సచివాలయం పంచాయతీ కార్యదర్శి డాక్టర్ కోటేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో జి. శ్రీనివాసరావు ,ఎంపీడీవో జి.రవికుమార్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కేవైసీ పూర్తి చేయాలి : ఎంపీడీవో

ప్రజాశక్తి - విజయపురిసౌత్ (రెంటచింతల)

ఉపాధి హామీ వేతనదారులకు ఈకేవైసీ వంద శాతం పూర్తి చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎంపీడీవో సీహెచ్ శ్రీనివాసరావు సూచించారు. గురువారం కార్యాలయంలో ఉపాధి ఏపీవో,ఈసీ,సాంకేతిక క్షేత్ర సహాయకులతో చేపట్టిన పనుల ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల ఒకటో తేదీ నుంచి ఈకేవైసీ ద్వారా హాజరు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏపీవో జీసీహెచ్ వెంకటేశ్వర్లు, ఎఫ్ఎలు గాలయ్య, రాజాయాదవ్, బ్రహ్మయ్య,రమేష్ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

10183 ఎంయుల విద్యుత్ ఉత్పత్తి

ప్రజాశక్తి - విజయపురిసౌత్ (రెంటచింతల)

సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టుకు చెందిన రెండు యూనిట్ల ద్వారా బుధవారం అర్ధరాత్రి 12 గంటల వరకు 10183 ఎంయూల విద్యుత్ ఉత్పత్తి జరిగినట్లు ఎస్ఈ కె. వెంకటరమణ, ఈఈలు సుబ్రహ్మణ్యం, నాగరాజులు చెప్పారు. ప్రాజెక్టుకు వున్న 20 రేడియల్ క్రస్ట్ గేట్లకు గాను 4 గేట్లను 1.5 మీటర్ల మేర ఎత్తి 28,344 క్యూసెక్కులు, టేల్ రేస్ ఛానల్ ద్వారా 8591 క్యూసెక్కుల మొత్తం 36,935 క్యూసెక్కుల నీటిని పులిచింతలకు విడుదల చేస్తున్నామన్నారు.

ఎన్‌సిసికి ఎన్ఈసీ కళాశాల విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



ఎంపికలు నిర్వహిస్తున్న అధికారులు

నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఎన్‌సిసి ఎంపికలు జరిగాయి. ఈ ఎంపికలు 23(ఏ) ఆంధ్రప్రదేశ్ బెటాలియన్, కంపెనీ ఎన్‌సిసి ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు మాట్లాడుతూ దేశ సేవ పట్ల తపన, క్రమశిక్షణ నాయకత్వం అనేవి విద్యార్థి జీవితానికి మూల స్తంబాలన్నారు. ఎన్‌సిసి వంటి వేదికల ద్వారా విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే నాయకులుగా ఎదుగుతారని చెప్పారు. సామాజిక సేవ పట్ల ఆసక్తి చూపుతున్న యువతను చూసి గర్వంగా ఉందన్నారు. ఎంపికలలో భాగంగా విద్యార్థులకు రన్నింగ్ టెస్ట్, షటిల్ రన్, పుష్-అప్స్, పుల్-అప్స్, ఫ్లెక్సిబిలిటీ, స్టామినా పరీక్షలు నిర్వహించారు. దాదాపు 1000 మంది విద్యార్థులు ఈ ఎంపికల కోసం హాజరవ్వగా ప్రతిభ, క్రమశిక్షణ, ఫిజికల్ ఫిట్‌నెస్ ఆధారంగా 80 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. త్వరలోనే ఎన్‌సిసి బేసిక్ ట్రైనింగ్ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ట్రైనింగ్ జెసిఓ సుబేదార్, బిహెచ్ఎం రమేష్, లెఫ్టినెంట్ మెడికొండ రాజేష్ బాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు, పిడి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి



మాట్లాడుతున్న ఎంపిడిఓ శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించే బాధ్యత డ్వాక్రా మహిళలు స్వీకరించాలని ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. సత్తెనపల్లి మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం స్థానిక సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలోని పరిశుభ్రత, పచ్చదనంపై మండలంలోని ఒక్కో గ్రామానికి చెందిన ఇద్దరు విఓలు లకు, ఇద్దరు స్వయం సహాయక సంఘాల సభ్యులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. తడి చెత్త, పొడి చెత్త లను ఇళ్ల వద్దే వేరు చేసే ప్రక్రియ గురించి కూడా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు కుంభ వెంకటేశ్వర్లు, చెల్లంచెర్ల శ్రీనివాస్ రావు, కాల్వపల్లి అంజి రెడ్డి లు మాస్టర్ ఆఫ్ ట్రైనర్‌లుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఏపిఎం ఎం.సమాధానం, ఎంపీపీ సిబ్బంది, అసిస్ట్ ట్రైనర్ సిహెచ్.బొల్లయ్య పాల్గొన్నారు.

సురక్ష యాప్‌తో మద్యం నాణ్యత పరిశీలన : ఎక్సైజ్ డిసి శ్రీనివాస్



మాట్లాడుతున్న ఎక్సైజ్ డిసి శ్రీనివాస్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మద్యం నాణ్యతపై ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో టిడిపి కూటమి ప్రభుత్వం 'ఏపి ఎక్సైజ్ సురక్ష' యాప్ అందుబాటులోకి తీసుకువచ్చిందని గుంటూరు జిల్లా ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ కె.శ్రీనివాస్ గురువారం తెలిపారు. పల్నాడు జిల్లా ఇఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎక్సైజ్ సురక్ష యాప్ కన్జ్యూమర్, ఎక్సైజ్ రక్ష యాప్ రిటైలర్, ఈ యాప్‌లను ప్లే స్టోర్ ద్వారా డౌన్లోడ్ చేసుకుని మద్యం సీసాపై స్కాన్ చేస్తే సమగ్ర వివరాలు తెలుస్తాయన్నారు. తద్వారా మద్యం సీసా ఒరిజినలా లేదా నకిలీదా పసిగట్టవచ్చన్నారు. నకిలీ మద్యం నిర్మూలనలో భాగంగా అన్ని మద్యం దుకాణాలు, బార్లలో కొత్తగా రూపొందించిన యాప్ ద్వారా పరీక్షించి అమ్మకాలు జరుపుతారన్నారు. 5 సెకండ్ల సమయంలో సమాచారం నిర్ధారించుకోవచ్చన్నారు. ఎక్కడైనా నకిలీ మద్యం ఆచూకీ తెలిసినట్లయితే ఎక్సైజ్ శాఖ ఎస్.హెచ్.ఓ కు లేదా 4405 టోల్ ఫ్రీ నందు తెలియజేయాలన్నారు. ఎక్సైజ్ శాఖ టాస్క్ ఫోర్స్ ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది బెల్ట్ షాప్ లు నిర్మూలన నాటు సారా నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ ఇఎస్ కె.మణికంఠ, ఎస్ హెచ్ ఓ కె.సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక యాప్‌తో నకిలీ మద్యాన్ని చెక్

ప్రజాశక్తి -విజయపురిసౌత్ (రెంటచింతల)

నకిలీ మద్యం నాణ్యతను గుర్తించడానికి ప్రత్యేక యాప్ ను రూపొందించినట్లు, దీంతో నకిలీ మద్యానికి చెక్ పెట్టవచ్చని గురజాల ఎక్సైజ్ సీఐ కొల్లా బుజ్జిబాబు చెప్పారు. గురువారం రెంటచింతలలోని పలు ప్రభుత్వ వైన్ షాపులను తనిఖీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ అందుబాటులోకి తెచ్చిందని ప్రతి ఒక్కరూ ఆ యాప్ డౌన్ లోడ్ చేసుకుని మద్యం బాటిల్ ను స్కాన్ చేస్తే మద్యం నాణ్యత తెలుసుకోవ చ్చన్నారు. బెల్టు షాపులకు మద్యం సరఫరా చేస్తే వైన్స్ షాపుల లైసెన్సును రద్దు చేస్తామన్నారు. అలాగే నాటు సారా తీసుకువచ్చిన విక్రయించిన కఠినంగా వ్యవహరిస్తామన్నారు. సమాచారం ఇచ్చిన వ్యక్తి వివరాలను గోప్యంగా ఉంచుతామని సీఐ బుచ్చిబాబు భరోసానిచ్చారు.



అవగాహన కల్పిస్తున్న అధికారులు

స్వచ్ఛతపై అవగాహన

ప్రజాశక్తి - యడ్లపాడు

స్థానిక ఎంపీడీవో కార్యాలయం గురువారం స్వచ్ఛత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్తను వేరు చేయుట చెత్త నుండి సంపదను సృష్టించడం, మనకు ఇంటిలో పనికిరాని వస్తువుల ద్వారా ఇంటి అవసరాలు తీర్చుకునే పద్ధతిని ప్రతి ఒక్కరు నేర్చుకోవాలని వాటిపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి.హేమలత, యు ఆర్ డి జాకీర్ హుస్సేన్ ఎస్బిహెచ్ గ్రూప్స్ లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

దూరదృష్టిగల నాయకులు చంద్రబాబు, లోకేష్

ప్రజాశక్తి - మాచర్ల

ఆనాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌కి మైక్రోసాఫ్ట్ తెస్తే, ఈనాడు విశాఖ కి గూగుల్ వచ్చేందుకు కృషి చేసిన నారా లోకేష్‌లు దూరదృష్టి గల నాయకులని టిడిపి సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు ప్రశంసించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గూగుల్ డేటా సెంటర్‌తో ఆంధ్రప్రదేశ్ తలరాత మారబోతుందని, 1.33 లక్షల కోట్ల పెట్టుబడితో, 2 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు రానున్నాయని, భవిష్యత్ ఆంధ్రప్రదేశ్‌కు బలమైన పునాది అని పేర్కొన్నారు. విశాఖలో ఏర్పడబోయే సబ్ సీ కేబుల్ నెట్‌వర్క్ అంతర్జాతీయ కనెక్టివిటీకి నూతన గమ్యం అని వ్యవసాయం, వైద్యం, విద్య రంగాలపై దీని ప్రభావం గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దారితీయబోతోంది అని వెల్లడించారు.



రోడ్డు వేస్తున్న దృశ్యం

సాగర్‌లో శరవేగంగా అభివృద్ధి పనులు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జున సాగర్‌లో శరవేగంగా అభివృద్ధి పనలు జరుగుతున్నాయి. మాచర్ల శాసన సభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కృషితో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కాలనీ రహదారులకు రూ.5 కోట్లు మంజూరయ్యాయి. స్థానిక సాగర్ క్యాంపు మత్యకారుల కాలనీ, మెయిన్ కెనాల్ రోడ్డుకు 3.59 కోట్లు,కుడి కాలువ బయ్యారం, ఎయిర్ స్ట్రిప్ రోడ్డుకు 1.49 కోట్లు మంజూరయ్యాయి. ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి ఇటీవల ఆయా రహదారులను పరిశీలించి స్థానికులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ముందుగా సాగర్ కుడి కాలువ బయ్యారం, ఎయిర్ స్ట్రిప్ రహదారి పనులను ప్రారంభిం చారు. ఈ పనులు పూర్తి కాగానే సాగర్ క్యాంపు మత్యకారుల రహదారి, మెయిన్ కెనాల్ రహదారి నిర్మాణ పనులను ప్రారంభించనున్నారు. రహదారి అభివృద్ధి పనులను జలవనరుల శాఖ ఈఈ రమేష్, డిఈ స్వరూపరాణి, జేఈ హిమబిందు పరిశీలించారు.



అర్జీలను పూర్తి చేస్తున్న నాయకులు

నేటి ధర్నాకు తరలిరండి

ప్రజాశక్తి - మంగళగిరి

శనివారం మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ఇళ్ల పట్టాలు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జరిగే ధర్నా కార్యక్రమానికి పేదల పెద్ద సంఖ్యలో తరలిరావాలని సిపిఎం సీనియర్ నాయకులు పి.బాలకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం మంగళగిరి పట్టణంలోని పాత మంగళగిరిలో ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాల కొరకు దరఖాస్తులు పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేస్తున్నారు. కార్యక్రమంలో సిపిఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై.కమలాకర్, పట్టణ కమిటీ సభ్యులు ఎం.చలపతిరావు, నాయకులు ఎస్.కోటేశ్వరరావు, బి. స్వామినాథ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి- తాడేపల్లి

సిపిఎం ఆధ్వర్యంల ఎంటిఎంసీ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు టి బక్కి రెడ్డి, కే రామకృష్ణ కోరారు. గురువారం ఉండవల్లి సాయి నగర్ లో పేదలకు అర్జీలు అందజేశారు.



పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతున్న కమిషనర్

పారిశుధ్య నిర్వహణను పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలో జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాలను మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడు గురువారం పరిశీలించారు. ఐదు, ఆరు శానిటరీ డివిజన్ కార్యాలయాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. సిబ్బంది హాజరు నమోదు ప్రక్రియ, తదితర అంశాలపై శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు సూచనలు చేశారు. పారిశుధ్య కార్మికులతో సమావేశమై పారిశుధ్య నిర్వహణ తీరును సమీక్షించారు. ఇంటింటి చెత్త సేకరణ, వ్యాపార కూడళ్లలో వ్యర్థాల సేకరణ, మురుగు కాలువల పూడికతీత వంటి పనులపై కార్మికులకు దిశా నిర్దేశం చేశారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో శానిటరీ సెక్రటరీలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, నగర దీపికలు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

దీపం పథకంతో మహిళలకు లబ్ధి

ప్రజాశక్తి - తెనాలి

దీపం పథకం ద్వారా ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 1.04 కోట్లమంది మహిళలకు లబ్ధి చేకూరిందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. స్థానిక ప్రగడ కోటయ్య నగర్‌లో మూడవ విడత దీపం పథకం లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లను గురువారం రాత్రి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఏడాది దీపావళి రోజున ప్రారంభమైన దీపం పథకం ఇప్పటికీ కొనసాగుతుందని, మూడవ విడత పంపిణీ నవంబర్ నెలాఖరు వరకు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ, రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సమాధుల తోటకు స్థలం కేటాయించాలి

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక ఐతానగర్ ప్రాంతంలో క్రైస్తవుల సమాధుల తోటకు స్థలం కేటాయించాలని కోరుతూ రాష్ట్ర పౌరస రఫ రాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు గురువారం క్యాంపు కార్యాలయంలో ఐతానగర్ వాసులు వినతి పత్రం సమర్పిం చారు. సమాధుల తోటస్థల సాధన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బృందం మాట్లా డుతూ దశాబ్ద కాలంగా సమాధులకు స్థలం లేక ఐతానగర్ క్రైస్తవులు నానాయాతన పడుతున్నారని చెప్పారు. ఇప్పటికే తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సబ్ కలెక్టరుకు వినతిపత్రం సమర్పించినట్లు గుర్తు చేశారు. సమాధుల స్థలం ఆవశ్యకతపై దాదాపు 5వేల మంది సంతకాలు సేకరించి, అర్జీతోపాటు మంత్రి మనోహర్‌కు సమర్పించి నట్లు చెప్పారు. పరిశీలించి చర్యలు తీసుకుం టామని మంత్రి బదులిచ్చారన్నారు. సమాధులకు స్థలాన్ని సాధించేంతవరకు పోరాడతామని కమిటీ స్పష్టం చేసింది.





భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులతో ఎంఈఓ, ఉపాధ్యాయులు

విద్యార్థులు దేశభక్తి, క్రమశిక్షణ అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - తాడేపల్లి

విద్యార్థులే దేశభక్తి, క్రమశిక్షన, సేవా తత్వాన్ని అవర్చుకోవాలని గారపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సెక్రటరీ ఎం.ఏడుకొండలు అన్నారు. గురువారం విద్యార్థులచే ఇన్వెస్టర్ సెర్మని నిర్వహించారు. సెక్రటరీ మాట్లాడుతూ బాలబాలకలందరూ స్కౌట్ ఉద్యమంలో చేరాలని కోరారు. దేశానికి సేవచేయాలన్నారు. వట్టిచెరుకూరు మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ విద్యాసంస్థల్లో ఉద్యోగాల్లో స్కౌట్ అండ్ డేస్‌కి రిజర్వేషన్ ఉన్నదని దానిని ఉపయోగించుకోవాలని కోరారు. తొలుత స్కౌల్ వ్యవస్థాపకులు బ్రెడెన్ పాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఝూన్సీ లక్ష్మీబాయి గైడ్ కంపెనీ యూనిట్‌ను ప్రారంభించారు. విద్యార్థులకు స్కౌట్ యూనిఫామ్ బహూకరించారు. బాలికల చేత గైడ్ ప్రమాణం చేయించారు. పాఠశాలలో స్కౌట్ యూనిట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని పలువురు కొనియాడారు. ప్రధానోపాధ్యాయులు ఏడుకొండలు, స్కౌట్ మాస్టర్ నాగేశ్వరరావు, సురేష్, కె.సునీత, ఉపాధ్యాయులు హనుమంతరావు, బజీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి నాదెండ్ల

ప్రజాశక్తి - తెనాలి

పురపాలక సంఘ వివిధ విభాగాల అధికారులతో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. స్థానిక బోస్ రోడ్డు లోని క్యాంపు కార్యాలయంలో పట్టణంలో జరుగుతున్న అభివఅద్ధి పనులు, వాటి పురోగతి, కొత్తగా ప్రతిపాదించాల్సిన పనుల వివరాలను మున్సిపల్ కమిషనర్ జె రామ అప్పల నాయుడు ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లులను త్వరితగతిన చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్

మున్సిపల్ ఇంజనీర్ శ్రీకాంత్, రెవిన్యూ ఆఫీసర్ రాంప్రసాద్, ఎంహెచ్‌ఓ ఏసుబాబు, ఏసిపి సాంబశివరావు పాల్గొన్నారు. అనంతరం ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు.

విద్యార్థులు మృతి చెందడటం బాధాకరం : కేసన శంకరరావు



మాట్లాడుతున్న కేసన శంకరరావు

ప్రజాశక్తి - మంగళగిరి

ఇటీవల వెలుగు చూస్తున్న ప్రభుత్వ వసతి గృహాలు- గురుకుల- ఆశ్రమ పాఠశాలల్లోని విద్యార్థుల్లో కొందరు అస్వస్థతకు గురై ఆసుపత్రుల పాలు కావడం, కొందరు మృతి చెందటం చాలా బాధాకరమని, వీటి నిర్వహణ- పర్యవేక్షణలపై అన్ని జిల్లా కమిటీలు సమగ్ర సమాచారం సేకరించి రాష్ట్ర కార్యాలయానికి పంపాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు కోరారు. గురువారం స్థానిక బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. స్వాతంత్రం సిద్ధించి ఏడు దశాబ్దాలు పైబడుతున్నా, ఎన్ని ప్రభుత్వాలు మారుతున్నా, కోట్లాది రూపాయలు అట్టడుగు వర్గాల బాల-బాలికల సంక్షేమానికి- విద్యాభివృద్ధికి బడ్జెట్లలో కేటాయింపులు జరుపుతున్నప్పటికీ, అవినీతి- అసమర్థ పాలనల కారణంగా, సంక్షేమ హాస్టళ్ల-ఆశ్రమ- గురుకుల పాఠశాలల నిర్వహణ- పర్యవేక్షణలు ఇంకను అస్తవ్యస్తంగానే ఉంటున్నాయన్నారు. కనీస మౌలిక వసతుల కల్పన కూడా జరగడం లేదన్నారు ఇంకనూ ప్రభుత్వ వసతి గృహాలలో కనీసం మంచాలు- పరుపులు లేకుండా, విద్యార్థులకు నేలపడకలే దిక్కవుతున్నాయన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర యువజన అధ్యక్షులు పారేపల్లి మహేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శివరాం బాబాజీ, రాష్ట్ర నాయకులు అడపా శ్రీనివాసరావు మంగళగిరి నియోజకవర్గ యువజన అధ్యక్షులు ఆలా శివాజీ తదితరులు పాల్గొన్నారు.







విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి - చేబ్రోలు

స్థానిక సాంఘిక సంక్షేమ కాలేజ్ హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు గురువారం పంపిణీ చేశారు . హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ (వార్డెన్) ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, టిడిపి అధ్యక్షులు మైలా వెంకటరామరాజు, ప్రధాన కార్యదర్శి అనంత లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ చేశారు . సందర్భంగా వారు మాట్లాడుతూ వసతి గిహ విద్యార్థుల కోసం మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి ఉంచారని వివరించారు. ప్రభుత్వం నుండి అందే ప్రతి వసతి సంక్షేమాన్ని విద్యార్థులు సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. ఊరుకు, తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ కష్టపడుతూ ఆర్థికంగా చిన్న కుటుంబం నుంచి భవిష్యత్తు అభివృద్ధి వైపు నడిచేందుకు విద్యార్థులు తమ ఆలోచనలను కేంద్రీకరించి నడవాలని కోరారు. వసతి గఅహ విద్యార్థులకు స్థానిక నాయకులు పెద్దలుగా అండదండలు ఎప్పుడూ ఉంటాయని స్నేహపూర్వకముగా మీ సమస్యలను మా దఅష్టికి తీసుకురావచ్చని అన్నారు. కార్యక్రమంలో వార్డెన్ ప్రసాదు విద్యార్థులు పాల్గొన్నారు.



నిత్యావసరాలు అందజేస్తున్న టిడిపి నాయకులు

మత్స్యకారులకు నిత్యావసరాల పంపిణీ

ప్రజాశక్తి- తాడేపల్లి

కృష్ణానది వెంబడి వేట చేసుకొని జీవించే మత్స్యకారులకు స్థానిక టిడిపి నాయకులు గురువారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు మాట్లాడుతూ రెండు నెలలుగా కృష్ణానదికి వరద ప్రవాహం ఎక్కువగా ఉండటంతో గంగపుత్రులకు వేటకు వెళ్లే అవకాశం లేకపోవడంతో వారి జీవనోపాధికి ఇబ్బంది ఏర్పడిందన్నారు. విషయం తెలుసుకున్న మంత్రి లోకేష్ మత్స్యకారుల కుటుంబాలకు అండగా నిలిచారు. 300 మత్స్యకార కుటుంబాలకు 6రకాల నిత్యావసర సరుకులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మడి సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ తాడిబోయిన భాస్కర్, రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్, మంగళగిరి మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు ఉయ్యాల శ్రీనివాసరావు, షేక్ మస్తాన్, పట్టణ మహిళా అధ్యక్షురాలు అన్నెం కుసుమ, ఒలేటి రాము, మేకా పుల్లారెడ్డి. కేళి వెంకటేశ్వరరావు, ఇట్టా పేంచలయ్య, అద్దంకి మురళి, దొంతిరెడ్డి సాంబిరెడ్డి, పోతాబత్తిన శ్రీనివాసరావు, గాడి సాంబశివరావు, సైక్యం సాంబయ్య, సిహెచ్ రాంబాబు, అడపా నరేష్, తాలూరి శ్రీను, షేక్ నాగుల్ మీరా, షేక్ నాగుర్ వలి, కంచర్ల శివప్రసాద్, తురకా దుర్గారావు, బి.వెంకటరెడ్డి, కొమరం చిన్నాబచ్చయ్య, షావుకాత్ అలీ, దర్శి హరికృష్ణ, షేక్ చాంద్ బాషా, యార్లగడ్డ ప్రసాద్, సైకం నిలిమాదేవి, కె. శైలజా, రాణి, పి.కృష్ణవేణి, కోక్కిలగడ్డ ప్రభావతి, బక్కా లావణ్య, విజయ ఊర్మిళ, రమణ, మాళిక, తదితరులు పాల్గొన్నారు.

అభినందనలు

ప్రజాశక్తి- తాడేపల్లి

అఖిలభారత ప్రజా తంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కోశాధికారిగా ఎన్నికైన తాడేపల్లి మాజీ సర్పంచ్ దొంతి రెడ్డి శ్రీనివాస్ కుమారికి, తాడేపల్లి మాజీ ఉపసర్పంచ్ కేలి వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు.



అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో శ్రీనివాసరావు

ప్రజారోగ్య రక్షకుడు పారిశుధ్య కార్మికుడు

ప్రజాశక్తి - పెదకాకాని

ప్రతి ఒక్క పారిశుధ్య కార్మికుడు ప్రజా ఆరోగ్య రక్షకుడు అని పెదకాకాని మండల పరిషత్ అభివఅద్ధి అధికారి ఆర్ శ్రీనివాసరావు అన్నారు. గ్రామాలలో పచ్చదనం పరిశుభ్రం నిర్వహణలో భాగంగా గురువారం కార్యాలయంలో గ్రీన్ అంబాసిడర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి వీధులు తిరుగుతూ ప్రజల ఆరోగ్యం కోసం పనిచేసే పారిశుధ్య కార్మికుల పాత్ర అభినందనీయమని, సమాజంలో వారు నిర్వహిస్తున్న పాత్ర మరొకరు చేయలేరన్నారు. ఈ కార్యక్రమంలో తక్కెళ్ళపాడు సెక్రటరీ పిట్టు శ్రీనివాసులు రెడ్డి, రిసోర్స్ పర్సన్ వి. మోహన్ కృష్ణ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

దోమలకు ఆయిల్ బాల్స్‌తో చెక్

ప్రజాశక్తి - పెదకాకాని

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్లు చిన్నాభిన్నమై ఆ గుంటల్లో నీరు చేరి, దోమలకు ఆవాసాలుగా మారి వాటి సంతతిని వృద్ధి చేసుకుంటూ ప్రజలను విష జ్వరాలకు గురి చేస్తున్నాయని నీటి గుంటల్లో దోమల వృద్ధిని నివారిం చేందుకు ఆయిల్ బాల్స్ పెదకాకాని గ్రామం మొత్తంలోని నిల్వ నీటి గుంటల్లో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, పారిశుధ్య కార్మికులు ఉమ్మడిగా పనిచేసి దోమల నియంత్రణ కోసం కృషి చేశారని గ్రామ సెక్రెటరీ ప్రసాదరావు తెలిపారు. గుమస్తా రాజారావు, ఏఎన్ఎంలు రాజ్యలక్ష్మి సునీత ప్రేమ కుమారి రమాదేవి నరసమ్మ ఆశా వర్కర్లు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



క్రీడాకారుల్ని పరిచయం చేసుకుంటున్న వైవి ఆంజనేయులు

చలపతి ఫార్మసీలో మహిళల కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

లాంలోని చలపతి ఫార్మసీ కాలేజిలో రెండ్రోజులపాటు నిర్వహించనున్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇంటర్ కాలేజియట్ మహిళల కబడ్డీ టోర్నమెంట్ గురువారం ప్రారంభం అయ్యింది.ఈ కార్యక్రమాన్ని చలపతి విద్యాసంస్థల చైర్మన్ వై.వి.అంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వైవి అంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులలో శారీరక దఢత్వంతోపాటు జట్టుపని, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవటానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమని అన్నారు. ఏఎన్‌యు పరిధిలోని వివిధ కాలేజిల నుండి 14 టీమ్‌లు పాల్గొన్నాయి. టోర్నమెంట్‌ను కోచ్‌లు, మేనేజర్లు, అధికారులు, ఫిజికల్ డైరెక్టర్లు పర్యవేక్షించారు. ఈ టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన క్రీడాకారిణులను ప్రత్యేకంగా గుర్తించి, దక్షిణ భారతస్థాయి ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ పోటీలకు ఎంపిక చేయనున్నారు.

ఆర్‌విఆర్ జేసీ అధ్యాపకురాలికి జాతీయస్థాయి అవార్డు

ప్రజాశక్తి-గుంటూరు



డాక్టర్ కవితను అభినందిస్తున్న కళాశాల సెక్రెటరీ, ప్రిన్సిపాల్

ఆర్‌విఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కాలేజి పరిశోధనా సంస్థ ఆర్‌జె ఈ-నెస్ట్ ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపకు రాలు డాక్టర్ జి.కవిత జరిపిన పరిశోధనకు జాతీయ స్థాయిలో అవార్డు లభించిందని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని తెలిపారు. ఇటీవల పుదుచ్చేరిలో విడిగుడ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ సహకారంతో బ్రైనీమీట్ సంస్థ నిర్వహించిన 2వ అంతర్జాతీయ మహిళా పరిశోధకుల అవార్డు కార్యక్రమంలో దేశవ్యాప్తంగా వివిధ విద్యాసంస్థలకు చెందిన 84మంది మహిళా పరిశోధకులు పాల్గొని, ఇందులో తమ కళాశాల కెమికల్ ఇంజినీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ జి.కవిత 'అడసోర్షన్ ఆఫ్ టెక్స్టైల్ డైస్ యూసింగ్ బయో ఆక్టివ్ ఫిల్టర్ బెడ్స్' అనే శీర్షికతో తన పరిశోధన ప్రదర్శించారన్నారు. అవార్డు అందుకున్న కవితను గురువారం కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకష్ణ అభినందించారు. ఆమె రూపొందించిన ప్రోటోటైప్‌ను స్టార్టప్‌గా అభివద్ధి చేసేదిశగా డిఎస్‌టి నిధుల ద్వారా రూ.8లక్షలు మంజూరు చేయడం గర్వకారణమని సెక్రటరీ గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రొఫెసర్ చిత్రను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

హిందూ ఫార్మసీలో ఘనంగా ప్రపంచ అనాటమీ డే

ప్రజాశక్తి-గుంటూరు


స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో ఫార్మకాలజీ విభాగం వారు వరల్డ్ అనాటమీ డే -2025 వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనాటమీ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి మానవ శరీరం గురించి, స్పెసిమన్స్, మోడల్స్, వీడియోల ద్వారా పాఠశాల, కాలేజి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విజయవాడ సిద్ధార్థా మెడికల్ కాలేజి అనాటమీ విభాగం హెచ్ఒడి ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.చిత్ర హాజరై అనాటమీ అభ్యసనంలో ప్రపంచ దృక్కోణం అనే అంశంపై ప్రసంగించారు. ప్రస్తుత అనాటమీ అభ్యసనం టెక్నిక్స్ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు క్విజ్, డ్రాయింగ్, మోడల్ మేకింగ్ పోటీలు నిర్వహించారు. కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూదనరావు, చీఫ్ గెస్ట్ డాక్టర్ ఆర్.చిత్రను శాలువా, మొమెంటోతో సత్కరించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి నాగభూషణం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సీతారామయ్య, డాక్టర్ ఎ.ప్రత్యూష, ఫార్మకాలజీహెచ్ఒడి డాక్టర్ డి.బ్రహ్మశ్రీనివాసరావు పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్య నేర్పండి

నేతాజీ నగర్ హైస్కూల్‌ను సందర్శించిన కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు రూరల్, లాలుపురం నేతాజీ నగర్ జెడ్పీ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా , జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో కలసి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒకటవ తరగతి విద్యార్థుల హాజరు పరిశీలించారు. మొత్తం విద్యార్థుల సంఖ్య, హాజరు., హాజరు కాని విద్యార్థుల వివరాలు యాప్‌లో తనిఖీ చేశారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను తనిఖీ చేశారు. తరగతి గదిలో ఉన్న బోధనోపకరణాలను గూర్చి అడుగగా స్వయంగా తయారుచేసి విద్యార్థుల బోధనకు ఉపయోగించడం జరుగుతుందని వివరించగా సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. విద్యార్థుల ఎత్తు, బరువులను పరిశీలించారు. విద్యార్థులకు గుణాత్మక, ప్రామాణిక విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. చిన్నప్పటి నుండి విలువలతో కూడిన విద్య అవసరమని చెప్పారు. సొంత పిల్లల్లా చూసుకుంటూ ఆదర్శప్రాయమైన భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. విద్యార్థుల చక్కటి ప్రవర్తన, ఉన్నత విద్య, వారి ఆరోగ్యం ప్రధాన బాధ్యతగా ఉపాధ్యాయులు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల మధ్యాహ్న భోజనం నాణ్యత, తాగునీటిలో ఎటువంటి అలసత్వం వద్దని స్పష్టం చేశారు. హెచ్ఎం అన్వర్‌భాషా విద్యార్థుల హాజరు, యాప్‌లో నమోదు తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



చిన్నారుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలిస్తున్న కలెక్టర్

పక్షవాతం తర్వాత జీవితంపై

లలితా హాస్పిటల్లో అవగాహన సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 29న పక్షవాత దినం సందర్భంగా, ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ (ఐఎస్ఎ) వారు అక్టోబర్ నెలను పక్షవాత అవగాహన మాసంగా ప్రకటించి అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల్లో భాగంగా గురువారం స్థానిక కొత్తపేటలోని లలితా హాస్పిటల్‌లో 'స్ట్రోక్ సర్వైవర్స్ అండ్ కేర్ గివర్స్ మీట్' విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ న్యూరాలజిస్ట్, ఐఎస్ఎ అధ్యక్షులు డాక్టర్ పి.విజయ డాక్టర్ యు.వీరమ్మ, డాక్టర్ రేష్మ, డాక్టర్ ఉషాకిరణ్ బెహరా, డాక్టర్ అజ్మానాజ్, సైకియాట్రిస్ట్ డాక్టర్ అజయ్, సైకాలజిస్ట్ డాక్టర్ సరోజ, ఫిజియోథెరపీ, డైటిషియన్, లైఫ్ స్టైల్ కౌన్సిలింగ్ నిపుణులు పాల్గొన్నారు. పక్షవాతం (స్ట్రోక్) నుంచి కోలుకున్న పేషెంట్లు (స్ట్రోక్ సర్వైవర్స్), వారి కుటుంబ సభ్యులు తమ అనుభవాలను, జ్ఞాపకాలను, కోలుకున్న పద్ధతులను పంచుకున్నారు. వారు హాస్పిటల్ సిబ్బంది, డాక్టర్ల పట్ల తమ ఆత్మీయమైన కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేకంగా న్యూరాలజీ విభాగం, ఫిజియోథెరపీ టీం, మెంటల్ హెల్త్ సపోర్ట్ టీం సేవలను కొనియాడారు. స్ట్రోక్ తర్వాత జీవితంలో ఎదురయ్యే సామాజిక, ఉద్యోగ, మానసిక, శారీరక సమస్యలపై అవగాహన కల్పించబడింది. పలువురు పేషెంట్లు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ 'పక్షవాతం వస్తే - సకాలంలో స్పందించండి' అనే ఐఎస్ఎ నినాదాన్ని వివరించి, కార్యక్రమంలో పాల్గొన్న వారితో నినాదాన్ని యాక్షన్‌తో అనుకరింపచేశారు.



పేషెంట్లతో మాట్లాడుతున్న డాక్టర్ విజయ

మలినేనిలో పాలిటెక్నిక్ ఫ్రెషర్స్‌డే వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ విద్యార్థినుల ఫ్రెషర్స్ డే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఎంహెచ్ఒ డాక్టర్ కె.విజయలక్ష్మి హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు సమాజం పట్ల బాధ్యతతో ఉండాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని నిరంతరం నవీకరించుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. అన్ని రంగాలలో మహిళలు ముందుండి ప్రతిభను చాటాలని, ఆరోగ్య పరంగా జాగ్రత్తగా ఉండి మంచి అలవాట్లు అలవర్చుకోవాలన్నారు. కళాశాల చైర్మన్ మలినేని పెరుమాళ్ళు మాట్లాడుతూ మహిళలకు డిప్లొమా, ఇంజినీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ ఎం.టెక్ మరియు ఎంఫార్మసీ వంటి అన్ని విభాగాలను కలిగిన ఏకైక విద్యాసంస్థ తమదే అని తెలిపారు. విద్యార్థులు ఎక్కడ ఉన్నా తమ నైపుణ్యాలను అభివద్ధి చేసుకోవాలని, లైవ్ స్కిల్స్‌ను పెంపొందించుకోవడం ద్వారా మాత్రమే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని అన్నారు.కార్యక్రమంలో డైరెక్టర్ కె.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ అప్పారావు, డీన్స్ కిషోర్‌బాబు, పోపూరి రమేష్‌బాబు, విభాగాధిపతులు, అధ్యాపక, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



విద్యార్థినులను అభినందిస్తున్న డిఎంహెచ్ఒ, కళాశాల చైర్మన్

డిసెంబర్ 12 నుండి క్రెడాయ్ ప్రాపర్టీ షో

ప్రజాశక్తి-గుంటూరు

క్రెడాయ్ గుంటూరు చాప్టర్ 8వ ప్రాపర్టీషో డిసెంబర్ 12, 13, 14 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు క్రెడాయ్ గుంటూరు ఛాప్టర్ ప్రెసిడెంట్ ఎం.రాము తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రెరా చైర్మన్ ఆరే శివారెడ్డి, రెరా సభ్యులు దామచర్ల శ్రీనివాసరావు, ది గుంటూరు కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ బోనబోయిన శ్రీనివాస్‌యాదవ్, క్రెడాయ్ ఏపీ మాజీ చైర్మన్ ఆళ్ల శివారెడ్డి చేతులమీదుగా గురువారం ఇన్నర్ రింగురోడ్డులోని శ్రీకన్వెన్షన్‌లో ప్రాపర్టీషో బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆరే శివారెడ్డి మాట్లాడుతూ క్రెడాయ్ గుంటూరు ఛాప్టర్ వారు వినియోగదారులకు నాణ్యమైన నమ్మకమైన సేవలు అందించటం ప్రశంసనీయం అన్నారు. సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేర్చుకోవటానికి ఈ ప్రాపర్టీషో నిర్వహించటం జరుగుతుందన్నారు. దామచర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ రెరా నియమ నిబంధనలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రెరాలో వెయ్యి గజాలలోపు అపార్ట్‌మెంట్‌లు నిర్మించే బిల్డర్లకు రెరా రిజిస్ట్రేషన్ అవసరం లేకుండా చేయాలని కోరారు. క్రెడాయ్ ఎపి జాయింట్‌సెక్రెటరీ, ప్రాపర్టీషో కన్వీనర్ టి.వినోద్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాపర్టీషోలో నాణ్యమైన అపార్ట్‌మెంట్లు, స్థలాలు, బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్‌కు సంబంధించి ఇతర గృహోకపకరణాలకు సంబంధించిన స్టాల్స్ ఉంటాయన్నారు. కార్యక్రమంలో గుంటూరు ఛాప్టర్ చైర్మన్ ఎ.సతీష్‌రెడ్డి, సెక్రెటరీ ఎం.సాంబశివారెడ్డి, ట్రెజరర్ ఎవి.నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఆరే శివారెడ్డి, తదితరులు



ఎంపికైన విద్యార్థినులు

అభ్యుదయ కాలేజీలో క్యాంపస్ డ్రైవ్

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక లక్ష్మీపురంలోని అభ్యుదయ మహిళా డిగ్రీ కాలేజిలో తృతీయ సంవత్సరం విద్యార్థినులకు 'అద్వైత స్కిల్ హబ్' సంస్థ తరపున ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో మొత్తం మూడు దశల్లో నిర్వహించారు. 120 మందికిగాను మూడో రౌండ్‌లో 62 మంది విద్యార్థినులు ఎంపికయ్యారు. విద్యతోపాటు, నైపుణ్యం, ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను కళాశాల డైరెక్టర్ బిఎస్‌ఆర్‌కె ప్రసాద్, బి.రోహిణీదేవి అధ్యాపక బృందం అభినందించారు.

వ్యవసాయ శాఖ నూతన కమిషనర్‌కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు నూతనంగా వ్యవసాయశాఖ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ మనజీర్ జిలాని సమూన్‌ను గురువారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. ప్రస్తుత పరిస్థితులలో రాష్ట్రంలోని డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను, ఫర్టిలైజర్స్ లభ్యత గురించి తెలియజేశారు. రబీ సీజన్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగానే అన్ని ఏర్పాట్లు చేశామని తెలియజేస్తూ డీలర్లు ఎదుర్కొనుచున్న సమస్యలను పరిష్కరించటానికి సానుకూలంగా సానుకూలంగా స్పందించారు. కమిషనర్‌ను కలిసిన వారిలో అసోసియేషన్ అధ్యక్షులు వజ్రాల వెంకట నాగిరెడ్డి, కోశాధికారి కె.విజయకుమార్, ఉపాధ్యక్షులు చక్కా రవికుమార్, భీమవరపు శ్రీనివాసరెడ్డి, కార్యవర్గ సభ్యులు ఆర్.చలపతిరావు, బి.సంజీవరెడ్డి తదితరులు ఉన్నారు.



నూతన కమిషనర్‌కు జ్ఞాపిక అందచేస్తున్న ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ అసోసియేషన్ నాయకులు

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-తెనాలిరూరల్

విద్యుత్ లైన్లు మరమ్మతుల కారణంగా పట్టణంలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎపిసిపిడిసిఎల్ ఆపరేషన్ సబ్ డివిజన్ తెనాలి డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి అశోక్ కుమార్ గురువారం ప్రకటనలో తెలిపారు. డి-2 సెక్షన్ పరిధిలో అంగలకుదురు 33 కెవి, ఇండస్ట్రియల్ ఎస్టేట్, సుల్తానాబాద్ లోని 11 కెవి విద్యుత్ ఫీడర్ లైన్లు మరమ్మతులు జరుగుతున్న కారణంగా తెనాలి పట్టణ ప్రాంతంలో ఇండస్ట్రియల్ ఎస్టేట్, సుల్తానాబాద్ సుందరయ్య కాలని ప్రాంతాల్లో ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం 02:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలియజేశారు.



మండలంలో అందుబాటులోకి 60 టన్నుల డిఎపి

ప్రజాశక్తి - పెదనందిపాడు

మండలంలోని పుసులూరు, పెదనందిపాడు, మరియు ఉప్పలపాడు జీడీసీఎంఎస్ సొసైటీలకు గురువారం 60 టన్నుల డిఏపి వచ్చినదని మండల వ్యవసాయ అధికారి ఐ సుబ్రహ్మణ్యం తెలియచేశారు. అదేవిధంగా శుక్రవారం, శనివారం ఒక వంద టన్నులు డిఏపి మండలానికి వస్తుందని తెలిపారు. రైతులందరికీ అవసరమైన మేరకు డి ఏ పి అందుబాటులో ఉందన్నారు.

జండర్ సమతుల్యాన్ని పాటిద్దాం

ప్రజాశక్తి తెనాలి

ఆడ, మగ వివక్ష లేకుండా సమతుల్యతను పాటించాలని, తద్వారా బాలికా సంఖ్యను పెంచ వచ్చునని నందుల పేట పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ వి ప్రియాంక అన్నారు. గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ ప్రక్రియ నిషేధ చట్టం 1994 నిబంధనలను వివరించేందుకు ఆరోగ్య సిబ్బందికి ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సమాజంలో స్త్రీ,పురుషులు ఇరువురు సమానమేనని, వివక్ష ఉండకూడదన్నారు. పుట్టబోయే బిడ్డ యొక్క లింగ నిర్ధారణ నేరమని, ఆ నిబంధన కచ్చితంగా అమలు చేసేందుకే చట్టం పనిచేస్తుందన్నారు. చట్టంపై క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని ఆరోగ్య సిబ్బందిని కోరారు. సమావేశంలో ఆరోగ్య సిబ్బంది ఎ.బాలచంద్రమౌళి, సిహెచ్. ప్రసన్నపుష్పలత, బి.మల్లేశ్వరరావు, డి.శ్రీనివాస రావు, ఎ.వేణుగోపాలరావు, హరికృష్ణ పాల్గొన్నారు.



రూ.2.5లక్షలతో మంచినీటి బోరు ఏర్పాటు

ప్రజాశక్తి - చేబ్రోలు

తాగునీటి సమస్య తీర్చేందుకు మండలంలోని నారాకోడూరులో నూతన బోరు ఏర్పాటు చేయడం జరిగుతుందని మండల పరిషత్ అభివఅద్ధి అధికారి టి ఊహారాణి తెలిపారు. గురువారం పంచాయతీ కార్యాలయం వద్ద బోర్ వెల్ పనులను ఆమె పరిశీలించారు. 2.5 లక్షల మండల పరిషత్ నిధులతో ఈ మంచినీటి బోరును రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకుని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమలో పంచాయతీ కార్యదర్శి ఎస్ కె అబ్దుల్ అజీజ్ , ఏ ఈ ఆర్ డబ్ల్యు ఎస్ పి శ్రీనివాసరావు, ఎంసిఓఎస్‌బిఎం ఇంజినీరింగ్ అసిస్టెంట్ పాల్గన్నారు.

పెదకాకాని - వెనిగండ్ల రోడ్డుకు లైన్ క్లియర్

ప్రజాశక్తి - పెదకాకాని

మండల కేంద్రమైన పెదకాకాని నుండి వెనిగండ్లకు వెళ్లే రోడ్డుకు అవసరాలు తొలిగాయి.ఎన్నో ఏళ్లుగా నిత్యం వేలాదిమంది తిరిగే రహదారి చిన్నపాటి వర్షం వస్తే మురుగునీరు పొంగి పాదచారులు,వాహనదారులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనేవారు.నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న



అధికారులతో మాట్లాడుతున్న వలివేటి మురళీకృష్ణ

సమస్యలను గుర్తించిన పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పెదకాకాని నుండి వెనిగండ్ల పొలిమేర సెంటర్ వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినట్లు పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకఅష్ణ తెలియజేశారు.రోడ్డు నిర్మాణంలో భాగంగానే అధికారులు కొలతలు తీసుకున్నారని త్వరలోనే విడుదల శంకుస్థాపన జరగనున్నట్టు ఆయన తెలిపారు.



రోటరీ సేవలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వెరికోస్‌వెయిన్స్ పై ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు రోటరీ అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్ తెలిపారు. స్థానిక టు టౌన్ రోడ్డు క్లబ్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. స్థానిక బుర్రిపాలెం రోడ్డు బిసి కాలనీ కళాకారుల భవనంలో నిర్వహించనున్న వైద్య శిబిరంలో హైద్రాబాద్ కు చెందిన ప్రముఖ ఏషియన్ వాస్కులర్ ఆసుపత్రి వైద్య నిపుణులు పాల్గొననున్నారని తెలిపారు. నరాలు సమస్యతో ఇబ్బందిపడుతున్న ప్రతి ఒక్కరూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలన్నారు. అనంతరం వైద్యశిబిరం కరపత్రాలను ఆవిష్కరించారు. పట్టణ కళాకారుల సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు గరికిపాటి సుబ్బారావు, కన్నెగంటి మురళీకష్ణ, క్లబ్ కార్యదర్శి గుమ్మడి వెంకట నారాయణ, పావులూరి రాంబాబు, ఈదర శ్రీనివాసరావు, జగదీశ్వరమ్మ మల్లాది అర్జున్, కళాకారుల సంఘం సింగా రావు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాలు తనిఖీ

ప్రజాశక్తి - చేబ్రోలు

ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం రూ.1792 (75కేజీలు) మద్దతు ధరకు కొనుగోలు చేయాలని తహశీల్దార్ శ్రీనివాసవర్మ తెలిపారు. గురువారం మండలం లోని సుద్ధపల్లి, శలపాడు, శేకూరు, వడ్లమూడి, వేజెండ్ల, నారాకోడూరు, గొడవర్రు, చేబ్రోలు-1, చేబ్రోలు-2, చేబ్రోలు-3, చేబ్రోలు -4 రైతు సేవ కేంద్రాలను వ్యవసాయ అధికారి ప్రయదర్శినితో కలసి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పలు సూచనలు చేశారు. ట్రాక్టర్‌కు ధాన్యం రవాణా సమయంలో జిపిఎస్ ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి జి మోహన్ రైతుసేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

పత్తి పంటలో పూత రాలడాన్ని గమనించాలి

ప్రజాశక్తి ప్రత్తిపాడు:

పత్తి పంటలో పూత రాలడాన్ని రైతులు గమనిస్తూ ఉండాలని వ్యవసాయ అధికారి సుగుణ బేగం అన్నారు. గురువారం ప్రత్తిపాడు మండలంలోని గొట్టిపాడు గ్రామంలో ప్రత్తి పంటలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ప్రత్తి పంటలో అధిక తేమ ఉండటం వల్ల పూత రాలడాన్ని గమనించడం జరిగింది. దీని నివారణకు రైతులు ఎకరానికి ఒక కేజీ 19:19:19 లేదా 13-0-45 పిచికారీ చేసుకోవడం వల్ల



పూత రాలడాన్ని నివారించుకోవచ్చన్నారు. ప్రత్తి పంటలో అల్లిక రెక్కల పురుగు వంటి మిత్ర పురుగులను ఎక్కువగా గమనించడం జరిగింది. కావున రైతులు ప్రస్తుత పరిస్థితులలో పురుగు మందులను ఎక్కువగా వాడనవసరం లేదన్నారు. అధిక వర్షాలు వలన ఆకు మచ్చ తెగుళ్ళను గమనించినట్లయితే 1% స్ట్రెప్టోసైక్లిన్ మరియు కాపర్ ఆక్సిక్లోరైడ్ 30గ్రా 10 లీటర్ నీటికి కలిపి 2లేదా 3 సార్లు పిచికారీ చేసుకోవాలి అని తెలియచేసారు. కార్యక్రమంలో వి.హెచ్. ఏ షణ్ముఖ్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.



జీవన ఎరువుల వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని పాలడుగు గ్రామంలో గురువారం వ్యవసాయంలో జీవన ఎరువులు వినియోగంపై రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమం ఏరువాక కేంద్రం గుంటూరు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఎ మనోజ్ మాట్లాడుతూ సుస్థిర వ్యవసాయం దిశగా ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం రైతుల కొరకు, వివిధ జీవన ఎరువులను అభివఅద్ధి చేసిందని, వీటిలో ముఖ్యమైనవి రైజోబియం, అజోటోబా క్టర్, పాస్పరస్ సొల్యూబులైజింగ్ బ్యాక్టీరియా, పొటాషియం రిలీజింగ్ బ్యాక్టీరియా, అజోస్పైరిల్లం, వేమ్ మొదగునవని వీటిని రైతులు వినియోగించడం ద్వారా రసాయనిక ఎరువుల మోతాదుని తగ్గించడానికి ఉపయోగపడుతుందన్నారు. పంట దిగుబడి పెంచడానికి, మొక్కకి వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించడానికి, మొక్కలు బెట్టను తట్టుకొనే సామర్థ్యం పొందుకోవడానికి సహాయపడతాయని తెలిపారు. వీటి ద్వారా రైతుకు కొంతవరకు సాగు ఖర్చు తగ్గించుకోవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా రైతులకు జీవన ఎరువుల ద్వారా విత్తనశుద్ధి పై పద్ధతి ప్రదర్శన నిర్వహించారు. ప్రత్తి పొలాలను సందర్శించి రైతులకు తగు సూచనలు అందజేశారు.



వైసిపి సంతకాల సేకరణ

ప్రజాశక్తి పొన్నూరు : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పేద విద్యార్థుల కల ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటు పరం చేస్తే సహించేది లేదని పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకఅష్ణ హెచ్చరించారు. పొన్నూరు పట్టణంలోనీ 23 వ వార్డులో మెడికల్ కాలేజీల ప్రైవేటైజేషన్ కు వ్యతిరేకంగా గురువారం సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నటువంటి మెడికల్ కాలేజీలను ప్రస్తుతం అధికారంలో రాగానే కూటమి ప్రభుత్వం ప్రవేటీకరణ చేస్తూ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజలను దగా, మోసం చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన రచ్చబండ కార్యక్రమం ద్వారా ప్రజలకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో 23వ వార్డు మాజీ కౌన్సిలర్ గేరా సంజీవ్ కుమారీ, రాష్ట్ర మైనార్టీ కమిషన్ మెంబర్ షేక్ సైపుల్ల , రాష్ట్ర యువజన విభాగ జాయింట్ సెక్రటరీ అమిరినేని సాంబశివరావు తదితరులు పాల్గన్నారు.

ఎస్సీ హాస్టల్లో దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - పెదనందిపాడు

పెదనందిపాడు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్లో 20 మంది విద్యార్థులకు ప్రభుత్వం పంపించిన దుప్పట్లను గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో పెదనందిపాడు యూనిట్ ఇంచార్జి నూతి శ్రీనివాసరావు, రెండో వార్డ్ నెంబర్ వెలినేని శివయ్య, లావు సుబ్బారావు, హనుమంతరావు, మరియు హాస్టల్ వార్డెన్ పాల్గొన్నారు.

ఫిరంగిపురంలో శ్రీవారి తిరు కళ్యాణ మహోత్సవం

ప్రజాశక్తి ఫిరంగిపురం

మండల కేంద్రమైన ఫిరంగిపురం లో శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో గురువారం స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. కేరళ డిజిపి ఆజాద్ చంద్రశేఖర్ దంపతులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆజాద్ దంపతులకు అధికారులు ఆలయ నిర్వాహకులు అర్చకులు స్వాగతం పలికారు పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు మరియు అన్నదానం చేశారు, ఈ కార్యక్రమంలో ఫిరంగిపురం పోలీస్ సిబ్బంది ప్రభుత్వ అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రత్తిపాటి శరత్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - నాదెండ్ల

చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు ప్రత్తిపాటి శరత్ జన్మదిన వేడుకలను నాదెండ్ల మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన నాదెండ్లలో నాదెండ్ల సొసైటీ అధ్యక్షులు నల్లమోతు హరిబాబు సారథ్యంలో గురువారం సాయంత్రం జరిగిన శరత్ జన్మదిన వేడుకలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు. కార్యకర్తల కోలాహలం మధ్య శరత్ పుట్టిన రోజు కేకును కట్ చేశారు. కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ సహా అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

గణిత ఉపాధ్యాయుడు షరీఫ్‌కు సన్మానం

ప్రజాశక్తి - పెదకూరపాడు

ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ డెమొక్రటిక్ వారి ఆధ్వర్యంలో "టీచర్స్ ఎక్సలెన్సీ అవార్డు" ని అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శ్రీ కాకతీయ విద్యాసంస్థల్లో గణిత ఉపాధ్యాయుడుగా గత 23 సంవత్స రాలుగా సేవలు అందిస్తూ ఎందరో విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దిన షేక్ మస్తాన్ షరీఫ్‌కి మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, మాజీ గుంటూరు మిర్చి యార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. అవార్డుని అందుకున్న షరీఫ్ ని గురువారం శ్రీ కాకతీయ హైస్కూల్ నందు శ్రీ కాకతీయ విద్యాసంస్థల యాజమాన్యం మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీ కాకతీయ విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దీవి లలిత బాబు మాట్లాడుతూ అంకిత భావంతో, నిబద్ధతతో వృత్తికే వన్నె తెచ్చేలా పనిచేసే షరీఫ్ గారికి అవార్డు రావడం ఎంతో ఆనందం కలిగించింది అని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ శీలంనేని సాంబశివరావు, సొసైటీ ప్రెసిడెంట్ శీలంనేని ఇందిరాదేవి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి మంగళగిరి

ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను టీడీపీ నాయకులు గురువారం లబ్ధిదారులకు అందజేశారు. వీవర్స్‌కాలనీకి చెందిన గోగిరెడ్డి తిరుమల రెడ్డికి రూ. 2 లక్షల 30 వేలు, బాప్టిస్ట్‌పేటకు చెందిన గోలి వాణికి రూ. 60,707, లాల్‌బహదూర్ నగర్‌కు చెందిన కుసం రాముకు రూ. 40,000, సూర్యనారాయణనగర్‌కు చెందిన పట్టెం లక్ష్మికి రూ. 25,541, షరాఫ్‌బజార్‌కు చెందిన చెన్నా శ్యామలకు రూ. 40,350, టిప్పర్లబజార్‌కు చెందిన దాసరి స్పందనకు రూ. 38,795 విలువైన చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్ , కార్యక్రమంలో పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ కందుల నాగార్జున, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మ రావు, తదితరులు పాల్గొన్నారు.